


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 23-05-2018 VIJAYABHANU DAILY VIJAYAWADA EDITION సంపుటి : 41 సంచిక : 243 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# ఎన్ని కష్టాలైనా ఎదుర్కొంటా

- వెంకన్నే శ్రీరామ రక్ష
- నా దగ్గర ఎవరి ఆటలు సాగవు
- రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు న్యాయం చేస్తా



విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఎందుకు ఇవ్వరు? వేరే రాష్ట్రాలకు ఇచ్చినప్పుడు మాపై ఎందుకీ వివక్ష? దీనికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రధానికి లేదా? మాకు ఇది జీవన్మరణ సమస్య. విశాఖ రైల్వేజోన్ మా హక్కు. దానికి అడ్డుచెబితే మీ అడ్రస్ గల్లంతే అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రధాని నరేంద్ర మోదీని నిలదీశారు. విశాఖలోని ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ధర్మపోరాట సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. మనం న్యాయం కోసం పోరాడుతున్నాం. ఈ ధర్మపోరాటానికి సంఘీభావం తెలిపేందుకు వచ్చిన ప్రజలందరికీ పాదాభివందనాలు. రాష్ట్ర, దేశ అభివృద్ధికి విశాఖ ముఖద్వారం. దేనికి మనం పోరాటం చేస్తున్నామో అంతా ఆలోచించాలి. మన స్వార్థం కోసం కాదు. జాతి ప్రయోజనాల కోసం. భావితరాల భవిష్యత్తు కోసమే. భాజపా నమ్మకద్రోహం, కుట్ర రాజకీయాలపై ధర్మపోరాటం చేస్తున్నాం. తిరుపతి వెంకన్న సాక్షిగా ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన హామీలను నిలదీసేందుకు తొలి సభ తిరుపతిలో పెట్టాం. నాలుగేళ్ల కంటే ముందు అదే రోజున అభ్యర్థి మోదీ హామీ ఇచ్చారు. విశాఖ వాసులది ఉక్కు సంకల్పం. ఏదైనా మాట అనుకుంటే సాధించేవరకు నిద్రపోని ప్రజానీకం విశాఖలో ఉన్నారు. హుద్‌హుద్ తుపాను వస్తే ఉక్కు సంకల్పంతో ముందుకెళ్లారు. ఎవరూ భయపడలేదు. హుద్‌హుదే మనకు భయపడింది. రెండేళ్ల కంటే ముందువస్తే ఈ రోజు ఎక్కడా ఆ ఛాయలు లేవు. ఎవరూ భయపడకుండా పునర్నిర్మాణం చేసుకోగల్గాం.



***మాకెందుకీ అన్యాయం?***

తిరుపతిలో విశాఖలో, నెల్లూరులో,

తరువాయి 2లో

# జగన్ అరెస్టుని ఎవరూ ఆపలేరు



టీడీపీ మంత్రి అచ్చెన్నాయుడు చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ అయ్యాయి. తాజాగా మీడియాతో మాట్లాడిన మంత్రి అచ్చెన్నాయుడు జగన్‌పై పెండింగ్‌లో ఉన్న కేసుల్లో జైలు కెళ్లడం ఖాయమని.. జగన్ అరెస్టుని ఎవరూ ఆపలేరని ఆయన చెప్పారు. 2014 ఎన్నికల తరువాత వైఎస్ కుటుంబాన్ని ఏపీ ప్రజలు దృఢ సంకల్పంతో ఓడించారని ఆయన అన్నారు.

ఇక వైసీపీలో చీలికలు వస్తున్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో కష్టపడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు.

నాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సహా 40 మంది ఎమ్మెల్యేలు చంద్రబాబు మీద అనేక ఆరోపణలు చేశారని, ఆ ఆరోపణల్లో ఏ ఒక్క కమిటీ కూడా చంద్రబాబుపై చేసిన ఆరోపణలను నిరూపించలేక పోయిందన్నారు.

అసలు చంద్రబాబును విమర్శించే అర్హత.. వయస్సు జగన్‌కు లేదని మంత్రి అచ్చెన్న ఫైర్ అయ్యారు.

## పట్టాభిషేకానికై
# చకచకా ఏర్పాట్లు

- ప్రారంభమైన వేదిక నిర్మాణం
- 24వ ముఖ్యమంత్రిగా కుమారస్వామి ప్రమాణ స్వీకారం
- మంత్రి పదవులు పంపకం పూర్తి
- కాంగ్రెస్-22, జెడిఎస్-12
- నేడే ప్రమాణ స్వీకారం



బెంగళూరు: కర్ణాటక రాష్ట్ర 24వ ముఖ్యమంత్రిగా హెచ్.డి.కుమారస్వామి విధానసౌధ తూర్పు ద్వారం మెట్లపై బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. వేదిక నిర్మాణ పనులు సోమవారం ఉదయం ప్రారంభమయ్యాయి. కొత్తగా నిర్మించిన వేదికపై అర్చకులు శాంతి పూజలు చేశారు. స్వగ్రామం హరదనహళ్లి, పెరిగిన శెనరసీపుర పర్యటన అనంతరం కుమార బెంగళూరు చేరుకుని ప్రమాణ స్వీకార ఏర్పాట్లపై ఆరా తీశారు. అనంతరం దిల్లీకి బయలుదేరి వెళ్లారు. పాదరక్షలు లేకుండా ప్రమాణ స్వీకారం చేయాలని ఆయన నిర్ణయించుకున్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడుతున్న

తరువాయి 2లో

## తుపానులు, వరదలు, సునామీ..
# ఏపీకి ప్రకృతి వైపరీత్యాలెక్కువ

- ఎన్ఐడీఎం నిర్మాణం త్వరగా పూర్తిచేయాలి
- ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌కు తుఫానులు, వరదలు, సునామీ వంటి ప్రకృతి వైపరీత్యాల నుంచి ముప్పు ఎక్కువగా ఉందని.. వాటిని తప్పించుకునేందుకు విపత్తు నిర్వహణ సమర్థంగా నిర్వహించడం ఎంతో ముఖ్యమని ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. కృష్ణా జిల్లా కొండపావులూరులో జాతీయ విపత్తు నివారణ సంస్థ భవనాలకు ఆయన మంగళవారం శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన

తరువాయి 2లో






# తపాలా ఉద్యోగుల సమ్మె



ఆందోళన చేస్తున్న తపాలా ఉద్యోగులు

నర్సీపట్నం : దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంత తపాలా కార్యాలయాల్లో పని చేస్తున్న గ్రామీణ డాక్‌సేవక్స్(జిడిఎస్)కి కమలేష్‌చంద్ర కమిటీ నందు సానుకూల సిఫార్సులను అమలు చేయాలని నర్సీపట్నం తపాలా ఉద్యోగులు మంగళ వారం నిరవధిక సమ్మె చేపట్టారు. వేతన కమిటీ సిఫార్సులను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పోస్టల్ జేఏసి ఆధ్వర్యంలో ఎన్ఎఫ్‌పిఇ, ఎఫ్ఎన్‌పిఒ, ఏఐజిడిఎస్‌యు నాయకులు బండారు నూకరాజు, పి.సూర్య నారాయణ, ఎస్.స్వామినాయుడు, తపాలా ఉద్యోగులు పాల్గన్నారు.

దీంతో తపాలా సేవలు పూర్తిగా స్తంభించిపోయాయి.

# వదంతుల నేపథ్యంలో యువకుడిపై దాడి



తీవ్రంగా గాయపడిన యువకుడు


నర్సీపట్నం : ప్రస్తుతం చిన్న పిల్లలను ఎత్తుకెళుతున్నారని, పార్థివగ్యాంగ్ సంచరి స్తుందనే వదంతుల దృష్ట్యా ఒక అమాయక యువకుడిని కొందరు యువకులు గాయ పర్చారు. రాజస్తాన్ రాష్ట్రానికి చెందిన రాకేష్‌పటేల్ పట్టణంలో ఒక స్వీట్‌స్టాల్‌లో పని చేస్తున్నాడు. ఈ యువకుడు ప్రతీ రోజూ వాకింగ్‌కు వెళ్లే అలవాటు ఉండటంతో మంగళవారం తెల్లవారుజామున కూడా వాకింగ్ చేస్తుండగా నర్సీపట్నం పోలీస్ స్టేషన్ ఎదురుగా వచ్చేసరికి అక్కడ కొందరు యువకులు రాకేష్‌ను ప్రశ్నించారు. అయితే హిందీలోనే సమాధానం చెప్పడంతో అనుమానంతో స్థానికులు యువకుడిని చితకొట్టారు. విషయం తెలుసుకున్న పోలీసులు పరుగు పరుగున వచ్చిన దాడిని అడ్డుకున్నారు. ప్రాణాప్రాయ స్థితిలో ఉన్న యువకుడిని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

# పాఠశాలల్లో వసతులకు రూ.109 లక్షలు మంజూరు

కొయ్యూరు : గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలతో పాటు గురుకుల పాఠశాల, కళాశాల మౌలిక వసతుల కల్పనకు, మరమ్మత్తులకు రూ.109 లక్షలు మంజూరైనట్టు సహాయ గిరిజన సంక్షేమాధికారి శ్రీనివాస్ తెలిపారు. కొయ్యూరు సిఏహెచ్‌కు రూ.7లక్షలు, బాలురా2, ఆశ్రమానికి రూ.4లక్షలు, రావణాపల్లి బాలికల ఆశ్రమానికి రూ.7.7లక్షలు, వైఎన్‌పాకలకు రూ.8.7లక్షలు, చిట్టింపాడుకు రూ.4.26లక్షలు, డౌనూరుకు రూ.3.7లక్షలు, కొమ్మిక రూ.5.36లక్షలు, శరభన్నపాలెంకు రూ.6.26లక్షలు, నడింపాలెంకు రూ.4.26లలు, పి.మాకవరానికి రూ.9.8లక్షలు, రాజేంద్రపాలెంకు రూ.7.3 లక్షలు, మంప రూ.4.6లక్షలు, యు.చీడిపాలెం రూ.5.2లక్షలు, పలకజీడి రూ.4.3లక్షలు, మఠంభీమవరం రూ.2.8లక్షలు ,తాండవ రూ.4.7లక్షలు,రామన్నపాలెంకు రూ.4.9లక్షలు, గురుకుల పాఠశాలకు రూ.10లక్షలు, గురుకుల కళాశాలకు రూ.4.25లక్షలు వంతున కేటాయించినట్టు ఏటిడబ్ల్యూఒ వివరించారు.

# సింహాచలం దేవస్థానం కొత్త ఇన్‌ఛార్జి ఈఓగా

## బాధ్యతలు స్వీకరించిన ఎస్.వి.ఎన్ మూర్తి



సింహాచలం : శ్రీ సింహాద్రి అప్పన్న ఆలయానికి నూతన ఇంచార్జి ఈ ఓ గా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఎండోమెంట్స్ శ్రీ ఎస్ వి ఎన్ మూర్తి గారు మంగళవరం బాధ్యతలు స్వీకరించారు సింహాచలం దేవస్థానం ఈ ఓ కె .రామచంద్రమోహన్ ఈ నెల 22 నుండి జూన్ 5 వరకు సెలవుపై వెళ్తుండటం తో దేవాదాయ కమీషనర్ అనురాధ ఉత్తర్వులు మేరకు 15 రోజుల పాటు మూర్తి గారు ఇక్కడ విదులు నిర్వహించనున్నారు మంగళవారం నాడు ఇంచార్జి ఈ ఓ అప్పన్న ను దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపి అనంతరం ఆలయ బేడా మంటపంలో అర్చకస్వాములు ఆశీర్వచనం పలకగా దేవస్థానం ఆలయ ఏ ఈ ఓ ఆర్ వి ఎస్ ప్రసాద్ కృష్ణమాచార్యులు స్వామి ప్రసాద ములు అందజేశారు.

# పరవాడలో సామాజిక సమన్వయకర్తలకు శిక్షణ



పరవాడ: పరవాడ మండలంలోని పశు సంవర్ధక శాఖలో సామాజిక సమన్వయకర్తలుతో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరవాడ పశు సంవర్ధక శాఖ అసిస్టంట్ డైరెక్టర్ డా.రామకృష్ణ కీర్తి హజరైఅతనిచేతులుమీదగాకార్యకర్తలు అందరికీ శిక్షణా దీపికలను పంపిణి చేశారు. అనంతరము ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు పశువులకు వచ్చే వ్యాధుల గురించి, వైద్యం వివరాలు, ముందుగా తీసుకునే జాగ్రత్తలు, పశుసంవర్ధక శాఖలో వివిధ పథకాలను, వాటి ఉపయోగాలు, పశుగ్రాస క్షేత్రాలు, పాడి పశువుల పెంపకం, సమీకృత దాణా, క్షీరసాగర, సునందిని, సుఫలం మన కోడి పథకాలు, గొర్రెల మేకల బీమా, పాడి పరిశ్రమలో యాంత్రికత, పాలు పితికే యంత్రాలు పై శిక్షణ ఇచ్చారు. కార్యకర్తలు ఒక్కొక్కరికే ప్రతీ నెల రూ.3,000లు గౌరవవేతనం గా ఇవ్వడం జరుగుతుందనీ పేర్కొన్నారు.

ఈ శిక్షణ పరవాడ పశువుల ఆసుపత్రిలో మూడు రోజులు ఉంటుందని చెప్పారు. ఈ శిక్షణా కార్యక్రమంలో లంకెలపాలెం, వాడ చీపురుపల్లి పశువైద్యులు డా.రాంబాబు, డా.సుకన్య, వెలుగు సహాయప్రాజెక్ట్ అధికారి రంగారావు, పశు సంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పెళ్ళయిన నెలకే వివాహిత అదృశ్యం

భీమునిపట్నం : పెళ్ళయిన నెలకే వివాహిత అదృశ్యమయిన సంఘటన స్థానిక గుడివాడ లో జరిగింది. భీమిలి పోలీసులు ఇచ్చిన వివరాలు ప్రకారం కుమిలి కి చెందిన చిల్ల రామలక్ష్మికి, గుడివాడ కు చెందిన చిల్ల గౌరీశంకర్రావు తో ఏప్రిల్ 27న వివాహం జరిగింది. కాగా ఈ నెల 19న రామలక్ష్మి కి ఆరోగ్యం బాగా లేక రణస్థలం గ్రామంలో ఉన్న దేముడమ్మ వద్దకు తీసుకుని వెళ్ళి తిరిగి గుడివాడ వెళ్ళడానికి తగరపువలస వచ్చారు. అయితే షాప్ వద్దకు వెళతాననీ చెప్పి తిరిగి రాలేదని చెప్పారు. భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు భీమిలి సి.ఐ బాలసూర్యారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఉపాధిహామీ పనులపై

# సుప్రీం మార్గదర్శకాలు

### గ్యారంటీ కౌన్సిల్‌లో శోభాస్వాతిరాణికి స్థానం



విజయనగరం : జాతీయ ఉపాధిహామీ పథకం పరిధిలోని పనుల కేటాయింపు, వేతనాల చెల్లింపు విషయంలో నూతన మార్పులు చోటు చేసుకోనున్నాయి. జాతీయ ఉపాధికి గ్యారంటీని కల్పిస్తూ ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం ఒక కౌన్సిల్‌ను ఏర్పాటు చేసింది. ఈ కౌన్సిల్‌లో అన్ని రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు ఉంటారు. ఆయా రాష్ట్రాల గ్రామీణాభివృద్ధి కార్య దర్శులను సభ్యులుగా చేరుస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. వీరితో పాటు పంచాయతీరాజ్ సంస్థల నుంచి అనధికార సభ్యులుగా 12 మందిని నియమించారు. దీంతో ఉపాధిహామీ పనుల అమలుపై నియంత్రణకు అవకాశం ఏర్పడింది. దేశ అత్యున్నతన్యాయ వ్యవస్థ సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలతో కేంద్ర ప్రభుత్వం అప్పటికప్పుడు ఈ నిర్ణయం తీసుకుంది.

**జడ్పీచైర్‌పర్సన్‌కు అరుదైన అవకాశం :**

కాగా ఈ కౌన్సిల్‌లో విజయనగరం జడ్పీ చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణికి ప్రత్యేక అవకాశం లభించింది. జాతీయ ఉపాధి కౌన్సిల్ సభ్యురాలిగా ఆమెకు స్థానం దక్కింది. రాష్ట్రంలో ఉపాధి హామీ పనుల అమలులో విజయనగరం జిల్లా ప్రత్యేకతను సంతరించుకుంది. అంతేకాకుండా పంచాయతీరాజ్ పరిధిలో గ్రామాల్లో అన్ని పథకాల అమలు బాగుండడంతో జాతీయస్థాయిలో ఈ అవకాశం జిల్లాకు లభించినట్లయింది. ఉపాధి పనులు చేసే కూలీలకు వేతనాలు చెల్లించే విషయంలో సుప్రీంకోర్టు స్పష్టమైన ఉత్తర్వులను జారీ చేసింది. కూలీలకు 15 రోజుల లోపు ఎలాంటి సాకులు చెప్పకుండా వేతనాలు ఆలస్యం లేకుండా చెల్లించాలని సుప్రీం చెప్పడంతో ఇది ప్రధానాంశమైంది. ఈ బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని సుప్రీంకోర్టు పేర్కొంది. కూలీలకు ఆలస్యంగా చెల్లింపులు చేసినప్పుడు పరిహారం కూడా చెల్లించాలని, సామాజిక తనిఖీ గైర్హాజరుపై కూడా సుప్రీం దృష్టిసారించింది.

డివిజన్ పెంచిఇచ్చిన తీర్పు కావడంతో కేంద్ర ప్రభుత్వం కూడా అదే స్థాయిలో స్పందించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనిని అమలు చేసేందుకు, ఉపాధిని గ్యారంటీ కల్పిస్తూ జాతీయస్థాయిలో కౌన్సిల్‌ను ఏర్పాటు చేశారు. పంచాయతీరాజ్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తంమీద విజయనగరం జిల్లా జడ్పీచైర్‌పర్సన్ శోభాస్వాతిరాణికి సభ్యురాలిగా అందులో స్థానం కల్పించడం జరిగింది.

## రహదారి వివాదంపై

# తహశీల్దార్‌కు ఫిర్యాదు

రోలుగుంట : ఎంకె.పట్నం శివారు కొరుప్రోలు రెవెన్యూలో ఇరువర్గాల రహదారి వివాదంపై తహశీల్దార్ అప్పలనాయుడుకు ఫిర్యాదు చేశారు. ఈ రెవెన్యూలో సిహెచ్.శివ, సుబ్రహ్మణ్యంరాజు, పద్మ మరొకరికి కలిపి సుమారు 60 ఎకరాల విస్తీర్ణంలో సాగు భూమి ఉంది. ఈ భూముల తర్వాత ఇదే గ్రామానికి చెందిన దళితులకు సుమారు 80 ఎకరాలకు చెందిన విస్తీర్ణంలో ప్రభుత్వం డి.పట్టాలిచ్చింది. ఈ భూములు దళిత కుటుంబాలు సాగు చేసుకుంటున్నారు.

ఈ నేపథ్యంలో క్షత్రియ కుటుంబాలు తమ భూముల సరిహద్దు నిర్ణయించుకొని సుమారు రూ.లక్ష రూపా యల వ్యయంతో ఫెన్సింగ్ వేయించుకున్నారు. దీంతో దళితుల భూములకు వెళ్లటానికి మార్గం లేకుండా పోయింది. బంద్ అయిన మార్గంపై క్షత్రియులకు, దళిత కుటుంబీలకు మధ్య ఘర్షణకు దారి తీసింది. సమస్యను దళితులు గ్రామ సర్పంచ్ పోతల గౌరీశంకర్, గ్రామ పెద్దలు రొంగల నాయుడు, మడ్డు నాయుడుకు ఫిర్యాదుచేశారు. వారు వచ్చి చర్చించినా సమస్య కొలిక్కి రాలేదు. సమస్యను తహశీల్దార్ అప్పలనాయుడు దృష్టికి తీసుకువెళ్లారు.

## ధర్మపోరాట దీక్షకు తరలిన టీడీపీ శ్రేణులు



ధర్మపోరాట దీక్షకు వెళుతున్న నాతవరం నాయకులు

నాతవరం : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విశాఖ పట్నంలో చేస్తున్న ధర్మపోరాట దీక్షకు నాతవరం నుండి టీడీపీ శ్రేణులు తరలివెళ్లారు. మంగళవారం అధిక సంఖ్యలో ప్రత్యేక బస్సులతో పాటు పలు వాహనాల్లో భారీగా తరలివెళ్లారు. వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిశింగంపల్లి సన్యాసిముడు, తాండవ జలాశయ చైర్మన్ పారుపల్లి కొండబాబు, మండల టీడీపీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లాలం అబ్బారావు, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రింక్ అండ్ డ్రైవ్ కేసులో

# ఒకరికి జైలు శిక్ష

రావికమతం : మద్యం తాగి రెండవ దఫా బైక్ నడుపుతూ పట్టుబడిన వ్యక్తికి పది రోజుల పాటు జైలు శిక్ష విధించినట్లు కొత్తకోట ఎస్సై డి.శేఖరం తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో భాగంగా కొత్తకోట గ్రామానికి చెందిన మట్టా గణేష్‌పై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించగా ఆయనపై గతంలో మద్యం కేసు నమోదై ఉన్నందున రెండవ దఫా పట్టుబడినందున పది రోజుల జైలు శిక్షను చోడవరం సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ విధించారని ఎస్సై తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

## ప్రభుత్వ అన్యాయానికి కడుపుమండి ప్రజల్లోకి వచ్చా

ర్శించారు. తాను అమెరికా నుంచి వైద్యుల్ని తీసుకొచ్చినా పెద్దగా ప్రయోజనం లేకుండా పోయిందని అన్నారు.

## ఏపీకి ప్రకృతి వైపరీత్యాలెక్కువ

వెంకయ్యనాయుడు.. ప్రపంచవ్యాప్తంగా వాతావరణంలో వస్తున్న మార్పులు పెనుసవాలుగా పరిణమించాయన్నారు. అతిపెద్ద కోస్తాతీరం ఉన్న ఏపీకి ఎన్ఐడీఎం వంటి సంస్థలు ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు. తాను కేంద్రమంత్రిగా ఉన్న సమయంలో ఏపీలో అనేక సంస్థలు ఏర్పాటు చేసేందుకు చొరవ చూపానని గుర్తుచేశారు. ఎన్ఐడీఎం నిర్మాణం త్వరగా పూర్తిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కేంద్ర హోం శాఖ సహాయమంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా విపత్తు నిర్వహణ కోసం రెండువేల కోట్ల రూపాయలతో ప్రత్యేక ప్రాజెక్టు ప్రారంభించామన్నారు. అందులో ఏపీకే మెజారిటీ వాటా దక్కుతుందని తెలిపారు. విపత్తు నిర్వహణలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ముందుందని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా హుద్‌హుద్ సమయంలో ఏపీ ప్రభుత్వం చూపిన చొరవ చాలావరకూ నష్టాన్ని తగ్గించిందని చెప్పారు. కొండపావులూరులోని ఎన్ఐడీఎం ద్వారా దక్షిణాది రాష్ట్రాలకు విపత్తు నిర్వహణ సేవలు అందుతాయన్నారు. అత్యున్నతమైన శిక్షణ అందించే ఈ కేంద్రాన్ని ఏడాదిలోగానే పూర్తి చేస్తామని చెప్పారు.

## పట్టాభిషేకానికై చకచకా ఏర్పాట్లు

ఆనందం కన్నా.. ప్రజలకు ఇచ్చిన హామీలను వేగంగా నెరవేర్చాలన్న ఆత్రుతే నాలో ఉంది. పూర్తి మెజారిటీతో అధికారంలోకి వచ్చి ఉంటే బాగుండేదనిపిస్తోంది. డి.కె.శివకుమార్‌తో వ్యక్తిగత వైరం ఏమీ లేదు. ఈ ఎన్నికల్లో ఇద్దరం మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ట్రోఫీని దక్కించుకున్నాం. గత సంకీర్ణ ప్రభుత్వంలో జరిగిన తప్పులు మళ్లీ తలెత్తకుండా చూసుకునేందుకు ప్రాధాన్యమిస్తాను అని దిల్లీకి బయలుదేరి వెళ్లే ముందు కుమారస్వామి విలేకరుల వద్ద పేర్కొన్నారు. మంత్రి పదవులు పంపకం పూర్తి అయిందని అన్నారు. కాంగ్రెస్‌కు 22, జెడిఎస్‌కు 12 మంత్రి పదవులతో నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని నూతన సీఎంగా ఎన్నికకానున్న హెచ్.డి.కుమారస్వామి పేర్కొన్నారు.

## ఎన్ని కష్టాలైనా ఎదుర్కొంటా





అమరావతిలో, నాటి ప్రధాని అభ్యర్థి, నేటి ప్రధాని నరేంద్ర మోదీ ఏమన్నారో విన్నారు. ఇచ్చిన హామీలు కేంద్రం నిలబెట్టుకోలేదు. కుట్రలు చేసేవాళ్ల గుండెల్లో రైళ్లు పరుగెత్తాలి. మొద్దు నిద్ర పోతున్నారు. దాన్నుంచి లేపాలంటే మనమంతా గట్టిగా పనిచేయాలి. ఎందుకు మాకీ అన్యాయం? మేమూ ఈ దేశంలో భాగస్థులం. ఎందుకు మీరు అన్యాయం చేస్తున్నారని ఐదు కోట్ల ప్రజానీకం మిమ్మల్ని నిలదీస్తున్నారు. ఒకట్రెండు సమస్యలు కాదు. చట్టంలో పెట్టిన ప్రతిదాన్నీ తూ.చ తప్పకుండా నెరవేరుస్తామన్నారు. 29సార్లు వెళ్లాను. అందరికంటే సీనియర్‌గా దేశ రాజకీయాల్లో ఉన్నప్పుడు అన్నిసార్లు వెళ్లినా వారి మనస్సు మారలేదు. రాష్ట్రానికి న్యాయం జరగలేదు. ప్రత్యేక సాయం ఇస్తామని కూడా ఇవ్వకుండా మభ్యపెట్టారు. ఆ తర్వాత పారిశ్రామి రాయితీలు 11 రాష్ట్రాలకు ఇచ్చారు. నేను నిలదీశాను. సమాధానం చెప్పకుండా ఐదో బడ్జెట్‌లోనూ మోసం చేశారు. బడ్జెట్‌లో ఎక్కడా రాష్ట్రం పేరులేదు. ఎంపీలంతా ఒకేమాట చెప్పారు. కేంద్రం మోసం చేస్తోంది. తిరుగుబాటు తప్ప వేరే మార్గంలేదని ఎంపీలంతా ముక్తకంఠంతో చెప్పారు. దేశంలో ఎవరూ పోరాడలేదు. వైకాపా చేసింది లాలూచీ పోరాటం. లోపల మోదీపై విశ్వాసం.. బయట నాటకం అవిశ్వాసం అదీ వారి తీరు. ఏమైనా భయపడమని తెలుగు వారి బాధను పార్లమెంట్‌లో నినదించింది తెదేపా ఎంపీలే. సాక్షాత్తు ప్రధాని ఇంటివద్దే నిరసన చేపట్టాం. కొట్టినా బాధపడలేదు. జాతికోసం పోరాడుతున్నామని ఎంపీలు పోరాటం చేశారు. ఏం చేసినా లక్ష్య పెట్టుకోలేదు.

ఎన్నాడైనా పదవులడిగామా?

తెదేపా నుంచి ఉన్న ఇద్దరు మంత్రుల్ని రాజీనామా చేయాలని అడిగితే ఒక్కనిమిషం కూడా ఆలోచించకుండా ముందుకొచ్చి రాజీనామాలు చేశారు. పదవులు తెదేపాకు తృణప్రాయం. పదవుల కోసం మేం లేం. వాజ్‌పేయి ప్రభుత్వంలో 29మంది ఎంపీలు ఉంటే మంత్రి పదవులు తీసుకోకుండా వద్దని ఆరోజు నాటి ప్రభుత్వానికి సహకరించాం. ఎప్పుడె%నా పదవులడిగామా? రాష్ట్రం కోసం పోరాడిన పార్టీ తెదేపా. కనీసం ఎంపీల రాజీనామా తర్వాత అర్థికబిల్లు వచ్చింది. 100 మంది ఎంపీలకంటే ఎక్కువగా చెప్పారు. అంతా పార్లమెంట్‌లో నిలదీశారు.

పోలవరం పూర్తిచేసి తీరుతాం

పోలవరం ఏపీకి జీవనాడి. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా ఆగదు.. ఆగదు.. ఆగే సమస్యే లేదు. ఇది మన హక్కులకు సంబంధించిన విషయం. కేంద్రం డబ్బులిస్తే 2019 నాటికి పూర్తిచేస్తాం. పోలవరం పూర్తి నా జీవితాశం. రాష్ట్రంలో కరవు లేకుండా చేయాలి. వాజ్‌పేయి ఎక్కడ నదులు అనుసంధానం ఏడాది లోపల పట్టిసీమ ద్వారా గోదావరి, కృష్ణా నదులు కలిపాం. పోలవరం ద్వారా గోదావరి కృష్ణా నదులు కలుపుతున్నాం. గోదావరి నది నీళ్లు పెన్నా నదికి తీసుకెళ్తాం. వంశధార నుంచిపెన్నా వరకు నదుల అనుసంధానం చేసి ఎక్కడ నీళ్లు లేకపోయినా నీటి ఎద్దడి తీర్చుకొనే బాధ్యత మేం తీసుకుంటాం. ఇన్ని పనులు చేస్తుంటే మొండిచేయి చూపిస్తున్నారు. రాజధాని నిర్మాణానికీ సహకరించట్లేదు. రాజధానికి కేవలం రూ.1500 కోట్లు మాత్రమే ఇచ్చారు. రెవెన్యూలోటు కింద మనకు రూ.4వేల కోట్లు మాత్రమే ఇచ్చారు. కష్టం, శ్రమ మాది, ఆదాయం మీకు. 33వేల ఎకరాల భూమి రైతులు ఇచ్చారంటే అదీ వారికి నాపై ఉన్న విశ్వసనీయత. విశాఖ రైల్వేజోన్‌ను మెడలు వంచైనా సాధించుకుంటాం. విజయనగరం జిల్లాలో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని చంద్రబాబు అన్నారు.

## కూచిభొట్ల కేసులో నేరాన్ని అంగీకరించిన నిందితుడు

వాషింగ్టన్ : అమెరికాలో భారత టెక్కీ కూచిభొట్ల శ్రీనివాస్ హత్య కేసులో ఇప్పటికే జీవిత ఖైదును అనుభవిస్తున్న నిందితుడు ఆడమ్ ప్యూరింటన్ జాతి విద్వేషం కేసులో తన నేరాన్ని అంగీకరించాడు. జాతి విద్వేషం కింద దాఖలైన మూడు ఫెడరల్ ఛార్జెస్‌లలో తన నేరాన్ని అంగీకరిస్తూ అమెరికా కోర్టులో సోమవారం వాంగ్మూలం ఇచ్చాడు.

జాతి విద్వేషం ఆరోపణల కేసులో ప్యూరింటన్‌కు మరణ శిక్ష పడే అవకాశం ఉంది. అయితే నేరాన్ని అంగీకరించడంతో శిక్షను జీవిత ఖైదుకు తగ్గించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈకేసులో జూన్ 2న న్యాయస్థానం శిక్ష ఖరారు చేయనుంది. యూఎస్ నేవీకి చెందిన 53 ఏళ్ల ప్యూరింటన్.. కూచిభొట్ల శ్రీనివాస్, అతని స్నేహితుడు అలోక్ మాదసానిపై కాల్పులు జరిపినట్లు అంగీకరించాడు. జాతి విద్వేషం కారణంగానే వారిద్దరినీ చంపేందుకు యత్నించానని ఒప్పుకొన్నాడు. కూచిభొట్ల హత్య కేసులో ప్యూరింటన్‌కు మే5న కోర్టు జీవితకాల శిక్షను విధించింది.

అయితే జాతి విద్వేషం కేసులో గతంలో తన నేరాన్ని నిందితుడు ఒప్పుకోలేదు. అయతే కోర్టులో తన నేరాన్ని అంగీకరించాడు.

# పేద ప్రజల సొంత ఇంటి కలలు నిజం చేస్తాం

## గృహనిర్మాణ సమాచార శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు



విశాఖపట్నం అనకాపల్లి : రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క పేదవాళ్ల కళ అయిన సొంత ఇంటిని వారికి నిర్మించి ఇస్తామని రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార శాఖామంత్రి కాలవ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం ఆయన అనకాపల్లి నియోజకవర్గంలో వివిధ గృహనిర్మాణ పథకాల అమలు తీరును పరిశీలించారు. ముందుగా శంకరం గ్రామంలో 744 గృహాల గృహకల్ప సముదాయాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.14 సంవత్సరాల క్రిత అప్పటి ప్రభుత్వం ముందుచూపు లేకుండా మౌలిక వసతులు కల్పించక, జాతీయ రహదారికి దగ్గరలో గృహ నిర్మాణాన్ని చేయడం మూలంగా లబ్ధిదారుల ఎవరూ ఆసక్తి కనపరిచి లేదని అనకాపల్లి శాసనసభ్యులు పి.గోవింద సత్యనారాయణ మంత్రికి వివరించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ పేదవాడి సొంత ఇల్లు నటించిన ఘనత స్వర్గీయ ఎన్టీరామారావు కే చెందుతుందన్నారు. 20 19 నాటికల్లా 19 లక్షల ఇల్లు ఇస్తున్నట్లు తెలిపారు గృహనిర్మాణాలకు రూ 50 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించారు. నీటి పథకాల తరువాత ఎక్కువ మొత్తాన్ని ఖర్చు చేస్తున్న పథకం ఇది అని చెప్పారు. రు. 12 కోట్లతో నిర్మించిన గృహ సముదాయానికి తమ ప్రభుత్వం రూ 9. 5 కోట్లతో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. మొత్తం రూ 35 కోట్ల కట్టు చేసిన గృహాలను లబ్ధిదారులు హాయిగా సంతోషంగా నివసించేందుకు వీలుగా తీర్చిదిద్దుతామన్నారు.

అంతేకాకుండా రుణ భారాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. వస్తున్నా మీకోసం పాదయాత్రలో చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు అను ఈ కాలనీ పనులను నెలాఖరుకల్లా పూర్తిచేస్తామన్నారు. తక్షణం తాగునీరు సరఫరా చేస్తామన్నారు. విశాఖపట్నం జిల్లాలో శాశ్వత గృహ నిర్మాణ పథకం 5 నియోజకవర్గాలు నియోజకవర్గాలలో వుడా పరిధిలో ఉన్నా 276 గ్రామాలను పట్టణ గృహ నిర్మాణ కార్యక్రమం పరిధిలోనికి తీసుకు వచ్చామని చెప్పారు దీనివలన సొంత స్థలం ఉన్న పేదలు ఇల్లు నిర్మించుకోవచ్చని, డిమాండ్ ను బట్టి బహుళ అంతస్తుల భవనాలు కూడా కట్టుకోవచ్చు అన్నారు. ఈ ప్లాన్ అప్రూవల్ నుండి మినహాయింపు ఇస్తారన్నారు అనకాపల్లి ఎమ్మెల్యే చేస్తున్న కృషిని చూస్తుంటే 20 20 నాటికి నియోజకవర్గంలో అందరికీ ఇల్లు నిర్మించడం తథ్యమని చెప్పారు.

ప్రభుత్వ స్థలాలలో నివసిస్తున్న వారికి కూడా పట్టాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.

**2022 నాటికి పేదలందరికీ సౌకర్యవంతమైన గృహాలు**
**గృహనిర్మాణ సమాచార శాఖామంత్రి కాలవ శ్రీనివాసులు**

నాటికి రాష్ట్రంలోని పేదలందరికీ సౌకర్యవంతమైన హాయిగా నివసించేందుకు





విశాఖ విమానాశ్రయంలో రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార శాఖా మంత్రి కాలవ శ్రీనివాసులుకు స్వాగతం పలుకుతున్న డిపిఆర్ఓ సిబ్బంది.

అవసరమైన గృహాలను నిర్మించి ఇస్తామని రాష్ట్ర గృహనిర్మాణ సమాచార శాఖామంత్రి కాలవ శ్రీనివాసులు వెల్లడించారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ విశాఖ జిల్లాలో హుదూద్ తుఫాను మూలంగా నష్టపోయిన వారికి నిర్మిస్తున్న గృహాలు 90% పూర్తయ్యాయన్నారు. పాత్రికేయులకు ప్రత్యేక గృహనిర్మాణ కార్యక్రమం రాష్ట్రంలోని పాత్రికేయులకు మూడు గదుల ఇళ్లు నిర్మించేందుకు ప్రత్యేక పథకాన్ని ప్రవేశపెడుతున్నట్లు మంత్రి తెలిపారు. వారి ఆర్థిక స్థోమతను బట్టి ఐదు విభాగాల్లో దేనినైనా వినియోగించుకోవచ్చు అన్నారు. దీనిపై విధివిధానాల రూపకల్పనకు మంత్రివర్గ కమిటీని నియమించినట్లు ఆయన తెలిపారు. అనంతరం మంత్రి అనకాపల్లి ఇలవేల్పు శ్రీశ్రీ శ్రీ నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ ముఖద్వారం వద్ద మంత్రికి పూర్ణకుంభంతో పూజారులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి శాసనసభ్యులు పి గోవింద సత్యనారాయణ, ఆర్డీవో సూర్యకళ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే అందమైన, అభివృద్ధి చెందిన నగరం విశాఖ

- అన్ని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు అభివృద్ధికి చర్యలు
- యస్.సి యస్.టి నిధులు రూ.600 కోట్లు కేటాయింపు
- రహదారులు, పార్కులు, సెంట్రల్ డివైడర్స్, అంగన్‌వాడీలు, టాయిలెట్స్ పై ప్రత్యేక శ్రద్ధవహించాలి
- సమర్ధవంతమైన కమిషనర్లు సమర్ధవంతంగా అభివృద్ధిచేస్తారు.
- వచ్చే నాలుగు నెలల్లో పనులు పూర్తి చేయాలి
- వివిధ మున్సిపాలిటీలలో చేపట్టిన పనులను లైవ్‌లో పరిశీలన

**- రాష్ట్ర మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధిశాఖమాత్యులు- డా.పి.నారాయణ**



విశాఖపట్నం : దేశంలోనే అందమైన, అభివృద్ధిచెందిన నగరం విశాఖ నగరమని రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖమాత్యులు డా.పి.నారాయణ పేర్కొన్నారు. కాన్ఫరెన్స్ హాలులో మూడు జిల్లాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్లు, మున్సిపాలిటీ, నగర పంచాయతీల కార్పొరేషన్ కమిషనర్లతో వివిధ అంశాలపై మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోనే సుందరమైన, అభివృద్ధి చెందిన నగరం విశాఖనగరంగా పేర్కొన్నారు. తిరుపతి, విజయవాడలు కూడా అందాలనగరాలుగా రూపొందుతున్నట్లు వివరించారు. కమిషనర్లు సమర్ధవంతంగా విధులు నిర్వర్తించడం ద్వారా నగరాల అభివృద్ధికి దోహదపడాలని పేర్కొన్నారు. యస్.సి/యస్.టి నిధులు రూ.600 కోట్లను విడుదల చేయనున్నట్లు వివరించారు. ఈ పనులను నాలుగు నెలల వ్యవధిలో పూర్తిచేయాలని కోరారు.

రహదారులు, పార్కులు, సెంట్రల్ డివైడర్స్, అంగన్‌వాడీలు టాయిలెట్స్‌ను మంచి స్టాండర్ట్‌తో నిర్వహించాలని పేర్కొన్నారు. అన్ని మున్సిపాలిటీలలో మౌళికసదుపాయాలు కల్పించడం ద్వారా ప్రజల మన్ననలు పొందాలని కోరారు. ఇంజనీర్ -ఇన్-చీఫ్ ప్రాంతీయ ఉపసంచాలకులు (మున్సిపల్ పరిపాలన) లు సంయుక్తంగా పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు.

మున్సిపాలిటీ, కార్పొరేషన్, నగరపంచాయతీల కమిషనర్లవారీగా సమీక్షించి పలు సూచనలు చేశారు. అనంతరం వివిధమున్సిపాలిటీలలో చేపట్టిన పనులను లైవ్‌లో ప్రదర్శించారు.



సమావేశంలో జివియంసి కమిషనర్ హరినారాయణన్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ వైస్ ఛైర్మన్ సి.ఎల్.వెంకటరావు, ఇంజనీర్ ఇన్ చీఫ్ డా.వి.చంద్రయ్య, అదనపు కమిషనర్ ప్రాజెక్టులు టి.సకలారెడ్డి, ప్లానింగ్ డైరక్టర్ రాముడు, చీఫ్ ఇంజనీర్ ఎన్ దుర్గాప్రసాద్, టెడ్‌కో చీఫ్ ఇంజనీర్ ఆనందరావు, సిసిపి విద్యుల్లత, ప్రాంతీయ ఉపసంచాలకులు కె.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీయింగ్ హ్యూమన్ ఇన్ మల్టీకల్చరల్ ట్రెడిషన్స్

# పుస్తకావిష్కరణ

### వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు



ఆంధ్రవిశ్వవిద్యాలయంః ఏ.యు. తత్వశాస్త్ర విభాగం ఆచార్యురాలు కె.ఆర్ రజని ప్రిన్సిపల్ ఎడిటర్‌గా వ్యవహరించిన బీయింగ్ హ్యూమన్ ఇన్ మల్టీకల్చరల్ ట్రెడిషన్స్ పుస్తకాన్ని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు మంగళవారం ఉదయం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. పుస్తకానికి సహ సంపాదకులుగా అమెరికాలోని కేథలిక్ యూనివర్సిటీ ఆఫ్ అమెరికా ఆచార్యులు ఆచార్య వీనస్ ఏ జార్జి వ్యవహరించారు.

కౌన్సిల్ ఆఫ్ రీసెర్చ్ అండ్ వేల్యూస్ ఇన్ ఫిలాసఫీ (ఆర్‌విపి) నిర్వహించిన కల్చరల్ హెరిటేజ్ అండ్ కాంటెంపరరీ చేంజ్ సీరీస్ 3బి, సౌత్ ఏషియన్ ఫిలసాఫికల్ వాల్యూమ్ 16 ప్రచురించింది.

పుస్తకంలో 35 రచనలు ప్రముఖులైన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫిలసాఫికల్ రీసెర్చ్ చైర్మన్ ఆచార్య ఎస్.ఆర్ భట్, ఏయూమాజీ వీసీ ఆచార్య కె.రామ క్రిష్ణ రావు, కలకత్తా వర్సిటీ వీసీ ఆచార్య దిలీప్ కుమార్ మహంత తదితరులు జరిపారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు పుస్తకానికి ప్రధాన సంపదాకురాలిగా వ్యవహరించిన ఆచార్య రజనిని అభినందించారు.

# గీతం నర్సింగ్ కోర్సులలో ప్రవేశాలు

సాగర్‌నగర్ః గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ నర్సింగ్ ద్వారా నిర్వహిస్తున్న బిఎస్సీ మరియు ఎమ్మెస్సీ నర్సింగ్ కోర్సులలో 2018 సంవత్సరానికి గాను ప్రవేశాలకు ఈ ఏడాది దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు నర్సింగ్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కనకలక్ష్మి తెలిపారు. ఇంటర్మీడియట్ తత్సమాన పరీక్షలలో సైన్స్ సబ్జెక్టులతో 45 శాతం మార్కులు సాధించిన విద్యార్థులు ఈ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చునని సూచించారు.

ఇంటర్మీడియట్‌లో ఒకేషనల్ నర్సింగ్ బ్రిడ్జ్ కోర్సు 45 శాతం ఉత్తీర్ణులైన వారు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని పేర్కొన్నారు.

ఎమ్మెస్సీ నర్సింగ్ ప్రాక్టీషనర్ ఇన్‌క్రిటికల్‌కేర్ కోర్సులో ప్రవేశం పొందగోరేవారు బిఎస్సీ నర్సింగ్ 55 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలని, ఏడాది వృత్తి అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుదన్నారు.ఎమ్మెస్సీ నర్సింగ్ లో ప్రవేశం పొందిన వారికి నెలకు 10 వేల రూపాయల ఉపకారవేతనం (స్టైపండ్) ఉంటుందన్నారు.

విద్యార్థులు గీతం విశ్వవిద్యాలయం వెబ్‌సైట్ www.gitam.edu ద్వారా దరఖాస్తులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని సూచించారు.

పూర్తి చేసిన దరఖాస్తులను గీతం స్కూల్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ కార్యాలయానికి అందే విధంగా పంపాల్సి ఉంటుందని తెలిపారు. మరింత సమాచారం కోసం ఫోన్ నెంబర్లు 0891-2727236, 2866555,9703430511, 7331136730లో సంప్రదించాల్సిందిగా సూచించారు.

# విభజన హామీల అమలుకై నిరాహార దీక్షలు ప్రారంభం

### ప్రత్యేక హెూదా సాధన సమితి



చోడవరం : విభజన హామీల అమలు, విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకై నేటి నుండి (ఈ నెల 23 నుండి) ప్రత్యేక హెూదా సాధన సమితి ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం వద్ద నిరాహార దీక్షలకు దిగుతున్నట్లు చోడవరం నియోజకవర్గ జనసేన కన్వీనరు జెర్రిపోతుల నానాజీ తెలియజేసారు.

స్థానిక సి.జె.ఎఫ్. ప్రెస్ క్లబ్‌లో మంగళవారం ప్రత్యేక హెూదా సాధన సమితి నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జనసేన నాయకుడు నానాజీ మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హెూదాపై మూడున్నరేళ్లుగా పోరాటం చేయలేని గౌరవ ముఖ్యమంత్రి ఎన్నికల ముందు మళ్లీ ప్రజలను మోసం చేయడానికి మరో తెర తీస్తున్నారన్నారు.

ప్రత్యేక హెూదాతో రాష్ట్రంలో 60 శాతం మేర నిరుద్యోగ సమస్య తీరుతుందని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు అన్నారు. ప్రత్యేక హెూదా సాధన సమితి పోరాటానికి ఉభయ కమ్యూనిస్టు పార్టీలు మద్దతు ఇస్తున్నట్లు వారు తెలిపారు. బూటకపు వాగ్దానాలతో రాష్ట్ర ప్రజలను నిలువునా మోసం చేస్తున్న బూర్జువా రాజకీయ నాయకులను ప్రజలు నమ్మరాదన్నారు. ఎన్నికల్లో బూర్జువా నాయకులు మద్యం, మనీ ఆశ చూపి ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తున్నారన్నారు.

ఓటుకు నోటు కేసులో మోది ప్రభుత్వానికి భయపడుతున్న సి.ఎం. చంద్రబాబు ధర్మపోరాట దీక్షలకు దిగడం హాస్యాస్పదరమన్నారు. వామపక్షాలు, ప్రత్యేక హెూదా సాధన సమితి ఆధ్వర్యంలో రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, విశాఖ రైల్వే జోన్ సాధించే వరకు మరిన్ని పోరాటాలు చేస్తామని రెడ్డిపల్లి స్పష్టం చేసారు.

ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఇల్లపు రమేషు, నాగిరెడ్డి సత్యనారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాధికారం కోసం

# బిజెపి మళ్లీ ఉవ్విళ్లూరుతోంది

- ■ ప్రజాస్వామ్యంలో ఈసారి పప్పులుడకవు
- ■ ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ మంత్రి కె.ఎస్.జవహర్



చోడవరం : రాజ్యాధికారం కోసం భారతీయ జనతా పార్టీ మళ్లీ ఉవ్విళ్లూరుతోందని, ప్రజాస్వామ్య దేశంలో అటువంటి పప్పులుడకవని ప్రొబేషన్, ఎక్సైజ శాఖ మంత్రి కె.ఎస్.జవహర్ అన్నారు. మండలంలోని గోవాడ షుగర్స్ అతిథి గృహంలో ప్రొబేషన్, ఎక్సైజ్ శాఖ మంత్రి మంగళవారం స్థానిక విలేఖరులతో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా మంత్రి జవహర్ మాట్లాడుతూ ఫెడరల్ వ్యవస్థకు భిన్నంగా రాష్ట్ర గవర్నర్లచే కొన్ని రాష్ట్రాల్లో రాజ్యాధికారం కోసం కేంద్రంలో మోది ప్రభుత్వం పట్టుబడుతోందన్నారు. దీనిపై న్యాయవ్యవస్థ జోక్యం చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడిందని, ఇందుకు ఉదాహరణగా తాజాగా కర్ణాటక రాజకీయమేనని తెలియజేసారు. దేశంలో, రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు, మరిన్ని రాజకీయ సంక్షోభాలపై పోరాటాలకు ప్రజలు, నాయకులు సిద్ధం కావలసిందిగా పిలుపునిచ్చారు. ఇటీవల తమ శాఖ పరిధిలో సుమారు 19 వేల కోట్ల రూపాయిలు విలువ చేసే 38,807 కిలోల గంజాయిను నియోజకవర్గంలోని కళ్యాణపులోవ ఎగువ ప్రాంతంలో తగులబెట్టినట్లు మంత్రి తెలియజేసారు. విశాఖలో సి.ఎం. ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్మపోరాట దీక్షకు వెళుతున్న మంత్రి చోడవరంలో కొద్దిసేపు ఆగి, విలేఖరులతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో సారారహిత, గంజాయి, బెల్టు దుకాణాలు లేని గ్రామాలుగా చేయడమే సి.ఎం.చంద్రబాబు ఆకాంక్ష అని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు కోటి 69 లక్షల గంజాయి మొక్కలను ధ్వంసం చేసినట్లు తెలియజేసారు. అలాగే గ్రామాల్లో నిర్వహిస్తున్న బెల్టు దుకాణాలపై ఇప్పటివరకు 10,380 కేసులు, 3 పీడి యాక్టు కేసులు నమోదు చేసామన్నారు. శాఖాపరంగా గంజాయి రవాణాకు ప్రోత్సహిస్తున్న వారిపై 385 కేసులు నమోదు చేసి, వారిని సస్పెండు చేసినట్లు తెలిపారు. గంజాయి, సారా ప్రభుత్వానికి ప్రధాన ఆదాయ వనరు కాదని, ఇటువంటి వాటిపై ఆధారపడ్డ కుటుంబాలకు ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పిస్తున్నట్లు తెలియజేసారు.

గ్రామాల్లో బెల్టు దుకాణాలను 73 శాతం మేర గుర్తించి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గంజాయి, మద్యం కేసులపై ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లు లేవని తెలిపారు. తిరుపతి వెంకన్న సాక్షిగా విభజన హామీలను తెలియజేసిన ప్రధాని మోదికు మంచి గుణం ప్రసాదించాలన్నారు. విభజన హామీల అమలు, ఏ.పి.కు ప్రత్యేక హెూదా సాధనకు అన్ని జిల్లాల్లో ధర్మపోరాట దీక్షలు చేస్తామన్నారు. ఏ అంటే అమరావతి, పి అంటే పోలవరం సాధనకు సి.ఎం.చంద్రబాబు నాయకత్వం బలపరచవలసిందిగా ఆయన ప్రజలను, నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు, గోవాడ షుగర్స్ ఛైర్మన్ గూనూరు మల్లునాయుడు తదితరులు పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

యలమంచిలి రూరల్ : అభివృద్ధి పనుల్లో భాగంగా పట్టణంతో పాటు నాలుగు గ్రామాలకు బుధవారం ఉదయం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో అధికారులు తెలియజేశారు. పట్టణంలోని 33-11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో కొత్త ట్రాన్స్‌పార్మర్ ఏర్పాటు నిమిత్తం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. దీని వలన యర్రవరం, కట్టుపాలెం, కొత్తపాలెం, సోమ లింగపాలెం గ్రామాలకు సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## వికలాంగులకు
# బస్‌పాస్‌లు పంపిణీ



భీమునిపట్నం : విభిన్న ప్రతిభా వంతులకు ఫ్రీ బస్‌పాస్ లు ఆర్. టి.సి వాల్తేర్ డిపో డి.ఎం. ఎ.గంగాధర్ ఆధ్వర్యంలో మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటానూకరాజు, పాల్గొన్నారు. సుమారు 100 మంది వికలాంగులకు ఉచితంగా పాస్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల ప్రతినిధులు కిరణ్ కుమార్, శ్రీనివాస్, ఆర్.టి.సి. సిబ్బంది ఎల్.మురళి, టీడీపీ నాయకులు కె.నాగరాజు, వి.సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎన్‌టిఆర్ సినీ సంగీత విభావరి

విజయనగరం: ఘంటసాల సంగీత సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో 23వ తేదీ బుధవారంసాయంత్రం 5 గంటలకు గురజాడ కళాభారతిలో చిరునవ్వుల తొలకరిలో అనే పేరుతో ఎన్ టి రామారావు సినీ సంగీత విభావరి ఏర్పాటు చేసామని సంగీతాభిమానులు అందరూ హాజరుకావాలని సమాఖ్య వ్యవస్థాపకులు సముద్రాల గురుప్రసాద్ ఒక ప్రకటనలో కోరారు.



**విశాఖ దక్షిణం, 26వవార్డు అధ్యక్షుడు బుచ్చా రామరెడ్డి ఆధ్వర్యంలో... వేల సంఖ్యలో తెలుగు తమ్ముళ్లు, చెల్లెమ్మలు... ధర్మ పోరాటానికి వెళ్ళారు. బస్సులు దుర్గాలమ్మ గుడి దగ్గర నుంచి బయలుదేరాయి. వేలాదిమందితో బస్సులు కిక్కిరిసిపోయాయి. బైక్ ర్యాలీలతో యువత ధర్మపోరాటానికి కదిలారు. 'జై తెలుగుదేశం... జై చంద్రబాబు.. జై వాసుపల్లి' నినాదాలతో... రహదారులు దద్దరిల్లి పోయాయి. ధర్మ పోరాటంలో తెలుగు తమ్ముళ్ళు, చెల్లెమ్మల్లో.. ఉరకళ్లెత్తే ఉత్సాహంతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో చినరెహమాన్, బుచ్చా శ్రీను, పయిర్ రహమాన్, రమణ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.**

## స్త్రీ శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో
# బాధిత మహిళలకు ఉచిత భోజనం, వసతి

విశాఖపట్నం: స్త్రీ శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ నైపుణ్యాభివృద్ధి మరియు మహిళ సాధికార (మహిళా ప్రాంగణం) విశాఖపట్నం నూతనంగా ప్రారంభించపడుతున్న స్వధార్ గృహం నందు ఈ దిగువ తెలియజేసిన మహిళలకు ఉచిత భోజన మరియు వసతి కల్పించడం జరుగుతుందని జిల్లా మేనేజరు ఎన్.సూర్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. వ్యభిచార గృహము (కూపము) నుండి బయట పడిన అమ్మాయిలు/మహిళలను, ఎటువంటి ఆధారము లేని వితంతువులను, ఎటువంటి ఆధారము లేని మరియు ఇదివరలో జైలులో వుండి విడుదల అయిన వార్లను, ప్రకృతి వైపరీత్యాల వలన గృహములు కోల్పోయిన వార్లను, భర్తచే విడిచిపెట్టబడిన వార్లను, టెర్రరిస్ట్‌ల హింసకు గురైన బాధితులను, హెచ్ఐవి/ఎయిడ్స్ బాధితులను...

ఇతరములు పైన ఉదహరించిన వారిని ఎవరయినా మా ప్రాంగణంనకు అప్పగించ వచ్చునన్నారు.

# సేవ చేయడానికి వీకేర్‌యు సంస్థ




భీమునిపట్నం : పేదలు,అనాద పిల్లలకు ఆకలి తీర్చడం కోసమే వీ కేర్ యు స్వచ్ఛంద సంస్థ ఏర్పడిందని సంస్థ కోఆర్డినేటర్ వెంపాడ. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం తగరపువలస లో సాయి రవీంద్ర స్కూల్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న తనం నుంచి తనకు సేవాగుణం కలిగి ఉండడంతో వీ కేర్ యు విశాఖ సంస్థ డైరెక్టర్ ఎం.వి రెడ్డి గుర్తించి తగరపు వలస, భీమిలి ల కోఆర్డినేటర్ గా వేసినట్లు తెలిపారు. మన రాష్ట్రంలోనే కాకుండా బెంగుళూరులో కూడ ఉందని ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే లక్ష్యం అని చెప్పారు. అంతే కాదు ఎక్కడ పార్టీ లలో అన్నం మిగిలిన సంస్థ ద్వారా అనాదలకు ఇవ్వనున్నట్లు తెలిపారు. పంక్షన్ లో నైనా భోజనాలు మిగిలితే దయచేసి 8500264289 కు ఫోన్ చేసి చెప్పాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో సంస్థ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ విమానాశ్రయంలో
# ముఖ్యమంత్రికి ఘన స్వాగతం



విశాఖపట్నం: ఒక రోజు పర్యటన నిమిత్తం జిల్లాకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి మంళవారం విశాఖపట్నం విమానాశ్రయంలో రాష్ట్ర మంత్రులు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులు, ఉన్నత అధికారులు ఘన స్వాగతం పలికారు. గన్నవరం విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో సాయంత్రం 4.40 గంటలకు విశాఖ విమానా శ్రయానికి రాష్ట్ర మంత్రులు యనమల రామకృష్ణుడు, నారా లోకేష్‌తో చేరుకున్న ముఖ్యమంత్రికి రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ మంత్రి గంటా శ్రీనివాస రావు, ప్రభుత్వ విప్ పిజివిఆర్. నాయుడు, శాసనమండలి సభ్యులు గాదె శ్రీనివాసుల నాయుడు, జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, పోలీస్ కమిషనర్ టి.యోగానంద్, వుడా ఉపాధ్యక్షులు పి.బసంత్‌కుమార్, జివియంసి కమిషనర్ ఎం.హరినారాయణన్, జిసిసి.ఎం.డి బాబురావు నాయుడు, పోలీస్ సూపరింటెండెంట్ రాహుల్ దేవ్ శర్మ తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి సాదర స్వాగతం పలికారు. ఈ మధ్యకాలంలోనే విజయనగరం జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన డా.హరి జవహర్‌లాల్ కూడా ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. విమానాశ్రయం ఆవరణలో నిర్మించిన విఐపి.లాంజ్‌కు చేరుకున్న ముఖ్యమంత్రికి వేదపండితులు వేదమంత్రాలతో స్వాగతం పలుకుతూ ఆశీర్వచనాలు అందజేశారు. లాంజ్‌లో మంత్రులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారు లతో కొంతసేపు ముచ్చటించిన తదుపరి ఏయూ ఇంజనీరింగ్ కళాశాల గ్రౌండ్స్‌కు ముఖ్యమంత్రి బయలుదేరి వెళ్ళారు.

# ధర్మ పోరాట దీక్షకు తెలుగుతమ్ములు



భీమునిపట్నం : గంటా క్యాంపు కార్యాలయం వద్ద విశాఖపట్నం లో తమ నాయుకుడు సి.ఎం.చంద్రబాబు నాయుడు చేస్తున్న ధర్మ పోరాట దీక్ష కు మద్దతుగా తెలుగు తమ్ముల బస్సుల ను భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటా.నూకరాజు, జెండా ను ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంకు ప్రత్యక హోదా తో పాటు నిధులను హామీలను మర్చిపోవడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలకు వివరించేందుకు విశాఖపట్నంలో దీక్ష చేపెట్టారన్నారు. భీమిలి నియోజకవర్గం కార్య కర్తలు నాయుకులు బారీగా తరలి వెళ్ళారు, ఈ కార్యక్రమం లో గాడు.సన్యాసినాయుడు, పి.యోగి, కె.అప్పల నాయుడు, అప్పికొండ అప్పల నాయుడు ఎం.సంజీవ్,గిడుతూరి శ్రీనివాసరావు, వి.పోతు రాజు, శంకర్, కె.శేఖర్, వి.కోదండ, సూర్య నారాయణ మాస్టర్, డి.వెంకటేష్, జీ.పోలిరాజు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయం : కోలగట్ల



విజయనగరం : పదవులు ముఖ్యం కాదని ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయమని వైకాపా ఉత్తరాంధ్ర కన్వీనర్, ఎమ్మెల్సీ కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. మంగళవారం ఉదయం ఆయన స్వగృహంలో తెలుగుదేశం పార్టీకి చెందిన కొయ్యాన సురేష్‌కుమార్‌యాదవ్ నాయకత్వంలో కొత్తపేట, పూల్‌భాగ్, అశోక్‌నగర్ ప్రాంతాలకు చెందిన 250 మంది కుటుంబాలు కోలగట్ల సమక్షంలో వైకాపాలో చేరారు. ఈసందర్భంగా వైరందరినీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా కోలగట్ల ఆహ్వానించారు. కోలగట్ల మాట్లాడుతూ వైఎస్‌జగన్ పదవులు కోసం కాకుండా ప్రజలకోసం 160 రోజులుగా మండుటెండలో పాదయాత్ర చేస్తున్నారన్నారు. ప్రజాసేవాభావం లేకపోతే ఇంతలా ప్రజల కోసం శ్రమించాల్సిన అవసరం లేదన్నారు. ఎప్పటికైనా పిలిస్తే పలికే నాయకునిగా, నేతగా తనకి, తన వర్గానికి ప్రత్యేక గుర్తింపు జిల్లాలో ఉందన్నారు. తన సేవలను గుర్తించే జగన్ తనకు ఈ అవకాశం ఇచ్చారన్నారు.

రానున్నది జగన్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పెనుమత్స సాంబశివరాజు, పిల్లా విజయ్‌కుమార్, ఆశపు వేణు, ఎస్‌వివి రాజేష్, సంఘంరెడ్డి బంగారు నాయుడు, అల్లు చాణక్య తదితరులు పాల్గొన్నారు. కాగా వైకాపాలో చేరిక సందర్భంగా టిడిపికి చెందిన కొయ్యాన సురేష్‌యాదవ్ నాయకత్వంలో పలువురు అభిమానులు, కార్యకర్తలు కొత్తపేట నిళ్ళట్యాంకు నుంచి ఊరేగింపుగా బయలుదేరి కోలగట్ల ఇంటికి చేరుకున్నారు.

# రాష్ట్రస్థాయి మినీ బ్యాట్‌మెంటెన్ ఛాంపియన్ 2018కు నలుగురు విద్యార్థులు ఎంపిక



విజయనగరం: పట్టణంలో కంటోన్మెంట్ పోలీస్ సంక్షేమ పాఠశాలో నిర్వహిస్తున్న బ్యాట్‌మెంటెన్ వేసవి శిక్షణ శిబిరంలో శిక్షణ పొందుతున్న నలుగురు విద్యార్థు ఏ.పి. రాష్ట్రస్థాయి మినీ బ్యాట్‌మెంటెన్ ఛాంపియన్ 2018కు ఎంపికైయ్యారని ఎఆర్ డిఎస్పీ ఎ. హనుమంతు తెలిపాఉ. నెల్లూరుపట్టణంలో ఈ నెల 25వ తేదీ నుండి 28వ తేదీ వరకు పరగనున్న ఈ ఛాంపియన్ షిప్‌కు వివిధ జిల్లాల నుండి పలువురు క్రీడాకారులు వివిధ విభాగాల్లో పోటీపడ్డారని తెలిపారు. ఈ నెల 1వ తేదీ నుండి శార్వాణి పోలీస్ సంక్షేమపాఠశాలలో నిర్వహిస్తున్న బ్యాట్‌మెంటెన్ వేసవి శిక్షణలో 45 మంది విద్యార్థులు కోచ్ జమ్ము త్రినాధ్ ఆధ్వర్యంలో శిక్షణ పొందగావారిలో నలుగురు విద్యార్థులు ఛాంపియన్‌షిప్ పోలీలకు ఎన్నికైయ్యారని తెలిపారు. ఈ విద్యార్థులను, కోచ్ త్రినాధ్‌ను జిల్లా ఎస్పీ జి.పాలరాజ్ జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం అభినందించారు. అండర్ -14 విభాగంలో బి.పల్లవి, అండర్ -12 విభాగంలో వి.జాహ్నవి. బి.రష్మిత, అండర్-14 విభాగంలో కె.ముఖేష్, ఎంపికైయ్యారు. ఆర్.ఐ మరియు స్కూలు సూపర్ వైజర్ అయిన శ్రీహరిరావు, ఊ్కల్ హెచ్.ఎం. ఎం.అప్పారావు మరియు స్కూల్ ఇన్‌ఛార్జి కన్నారావులు అభినందించారు.

# పన్ను బకాయిల వసూళ్ళకు ప్రత్యేక డ్రైవ్

## జిల్లా కలెక్టర్ డాక్టర్ హరి జవహర్ లాల్ ఆదేశం




విజయనగరం: పురపాలక సంఘపరిధిలో అన్ని రకాల పన్ను బకాయిల వసూళ్ళకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని జిల్లా కల్కర్ డాక్టర్ హరి జవహర్ లాల్ ఆదేశించారు. మంగళవారం పురపాలక సంఘ భవనంలో న్విహించిన సమీక్షలో మాట్లాడుతూ రెవెన్యూ పై ప్రత్యే దృష్టి సారించాలని, ఆస్తిపన్ను ఇంటిపన్ను, ఖాళీస్థలాలపై పన్నులను వసూలుచేయాలని పేర్కొన్నారు. ఎక్కువ శాతం బకాయిలున్న వార్డు రెవెన్యూ ఇన్స్పక్టర్లపై చర్యలు తప్పవని హెచ్చరించారు. పన్ను వసౌళ్ళలో అలసత్వాన్ని సహించబోమన్నారు. ప్రతిరోజూ ఉదయం 5.30 గంటనుండి 7.50గంటల వరకు వార్డుల సందర్శన చేస్తానని ప్రతి సోమవారం సాయంత్రం 4 గంటల నుండి పురపాలక శాఖ అధికారులతో సమీక్ష నిర్వహిస్తానని కల్కర్ స్పష్టచేశారు. ఆక్రమణల నిర్మూలనపై టాస్క్‌ఫోర్స్: మున్సిపల్ పరిధిలో అనుమతి లేని ఆక్రమణలు, అనుమతి లేని హోర్డింగులు, ప్లెక్సీలు,బ్యానర్లు తదిత ఆక్రమణలు తొలగించేందుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ని నియమించాలని కలక్టర్ మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. అదేవిధంగా హోర్డింగులు, ప్రకటనల బోర్డులు ఏర్పాటుచేయటానికి నిర్ణీత స్థలాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో మాత్రమే ప్రచార సామగ్రి ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అందుకు మున్సిపల్ చట్ట ప్రకారం పన్నులు విధించాలని కలక్టర్ సూచించారు. మురుగుకాల్వల నిర్వహణకు నోడల్ అధికారులు:మున్సిపాలిటీలోని మురుగుకాల్వల నిర్వహణలో భాగంగా పెద్దపెద్ద మురుగు కాలువలకు నోడల్ అధికారులను నియమించాలని ఆదేశించారు. నవనున్న రెండు నెలల్లో అన్ని కాలువలలో పూర్తిస్థాయిలో పూడికలు తొలగించాలని, తదుపరి సక్రమణ నిర్వహణ జరపాలని, ఎక్కడా మురుగునీటి ప్రవాహానికి ఆటంకం లుకుండా చూడాలన్నారు. పట్టణ పరిధిలో బహిరంగ మలవిసర్జన నిర్మూలించినట్లే బహిరంగ మూత్ర విసర్జన కూడా నిర్మూలించవలసిన అవసరం వుందని, అందుకు అవసరమైన అన్ని ప్రాంతాల్లో బయో యూరినల్స్ ఏర్పాటు చేసి వాటిని వినియోగించుకోవానిలని ఆ మేరకు ప్రజలను చైతన్యవంతులని చేయాలన్నారు. అవసరమైతే బహిరంగ మూత్ర విసర్జన చేసేవారికి జరిమానా విధించాలన్నారు.

రహదారులపై ప్రమాదాల నివారణకు చర్యలు: రహదారులపై ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా అత్యంత ప్రమాదకరమైన పందులను రోడ్లపై సంచరించకుండా పూర్తి నివారించాలని, పశువులను రోడ్లపై విడిచి పెట్టకుండా యజమానులకు నోటీసులు జారీచేయాలని ఆదేశించారు. హెచ్చరికలను బే ఖాతర్ చేసిన యజమానులకు జరిమాన విధించాలని తెలిపారు. ట్రాఫిక్ సిగ్నల్స్ సక్రమంగా పనిచేసేలా చూడాలని అన్నారు. తోపుడు బళ్లకు లైసెన్సులుమంజూరు చేయాలని, ఆయా వర్తకులు చెత్తా చెదారం ఎక్కడపడితే అక్కడ పడవేయకుండా వారికి క్రమపద్ధతి, క్రమశిక్షణలపై అవగాహన కల్పించాలని సూచించారు. ముందుగా జిల్లా కలక్టర్ మయూరి కూడలి, బాలాజీ కూడలి, అంబటి సత్రంతదితర ప్రాంతాల్లో పర్యటించి ట్రాఫిక్, బ్యూటిఫికేషన్ అవకాశాలను పరిశీలించారు. రింగ్‌రోడ్ పరిశీలనలో సెంట్రల్ మీడియన్ ఎత్తు తక్కువగా ఉందని మరికొంత పెంచాలని సూచించారు. అదేవిధంగా మీడియన్ మధ్యలో ఆదాయం సమకూరేలా ప్రకటనల స్థంభాలు ఏర్పాటు చేయాలని కమీషనర్‌ను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో మున్సిల్ ఇన్‌ఛార్జి చైర్‌పర్సన్ కనకల మురళీమోహన్, కమిషనర్‌ఎస్.డి.అనిత, ఆర్డీఓ జె.వి.మురళీ, ఆర్ అండ్ బి ఎస్.ఇ. కాంతిమతి, మున్సిపల్ ఇంజనీర్ రాజేంద్ర కృష్ణ, సహాయ కమిషనర్ కనకపల్లి, మెప్మా పి.డి. యం.లక్ష్మునాయుడు, మున్సిపల్ ఆరోగ్య, పారిశుధ్య, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంత్రాక్స్ పై అవగాహన అవసరం



బాలరేవుల గ్రామాన్ని సందర్శిస్తున్న ఎంపిడిఒ

కొయ్యూరు : మారుమూల గ్రామాల గిరిజనులకు అంత్రాక్స్ వ్యాధి సోకే అవకాశాలు, వ్యాధిలక్షణాలు నివారణ చర్యలపై అవగాహన ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపిడిఒ ఎస్‌జెజె. ఇమ్మానుయేల్ అన్నారు. మంగళవారం ఆయన ఎన్‌ఆర్ ఇజిఎస్ ఏపిఒ కొండబాబుతో కలిసి మారుమూల బూదరాళ్ల పంచాయతీ బాలరేవుల గ్రామాన్ని సందర్శించి సమస్య లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల భవనం శిధిలావస్థకు చేరుకుందని, మరమ్మత్తులు చేయించాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ గ్రామాల్లో అంత్రాక్స్ వ్యాధి నివారణకు వ్యాక్సినేషన్ అందుతుందా లేదా అడిగి తెలుసుకున్నారు. మలేరియా జ్వరాలపైనా కూడా గ్రామస్థులకు అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తూ దోమ తెరలు వినియోగించుకోవాలన్నారు.

ఈ కార్య క్రమంలో పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఘనంగా రామరాజ్యం వర్ధంతి



మాట్లాడుతున్న జేవీ.సత్యనారాయణమూర్తి

కొయ్యూరు : మండలంలో కామ్రేడ్ బడుగు రామరాజ్యం 2వ వర్ధంతి వేడుకలు ఆయన స్వగృహం కొయ్యూరు మండలం కించవానిపాలెంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యనారాయణమూర్తి హాజరయ్యారు. మండల అధ్యక్షుడు ఇరువాడ దేముడు అధ్యక్షత వహించారు. ముందుగా కామ్రేడ్ రామరాజ్యం స్థూపం వద్ద నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను నాలుగు సంవత్సరాలుగా మోసం చేస్తుందన్నారు. బిజెపి రాజ్యాంగ హక్కులపై దాడి, భావప్రకటన స్వేచ్ఛకు అడ్డుకట్ట వేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తామన్న హామీలను చంద్రబాబు అడటంలో ఎందుకు వైఫల్యం చెందారన్నారు. దివంగత నేత రామరాజ్యం మరణం తీరని లోటన్నారు. బాక్సైట్ రద్దు చేయాలని ఎన్నో నిరాహారదీక్షలు, బంద్ చేపట్టిన ఘతన ఆయనకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, మహిళా అధ్యక్షురాలు విమల, అల్లూరి పౌండేషన్ అధ్యక్షులు పడాల వీరభద్రరావు, సిపిఎం నాయకులు సూరిబాబు, ఉపాధ్యాయ సంఘం నాయకులు సన్యాసిరావు, ప్రసాద్, పాపారావు, సిపిఐ నాయకులు పొట్టిక సత్యనారాయణ, గోకిరి చిన్నారావు పాల్గొన్నారు.

# ఈ నెల 30న దేవస్థానము భూముల కౌలువేలం

ఆలమూరు : మండల కేంద్రం, ఆలమూరులో వేంచేసియున్న శ్రీ చండీ భైరవస్వామి వారి దేవాస్థానం తాలూకు ఆలమూరు రెవిన్యూ పరిధిలోని సర్వే నెం. 26/3బి లో య. 1-39 సెంట్లు, సర్వే నెం. 36/1 లో య. 1-46 సెంట్లు, సర్వే నెం. 34/1లో య. 1-52 సెంట్లు, సర్వే నెం. 187/2లో య.2-13 సెంట్లు భూములను 2018 సం॥రం నుండి 2021 సం॥రం వరకు మూడు సంవత్సరములకు గాను కౌలు అమరకమునకు ఈ నెల 30వ తేదీ బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు దేవస్థానం కార్యాలయం వద్ద దేవాదాయ శాఖాధికారుల సమక్షములో బహిరంగవేలం నిర్వహించబడుచున్నట్లు కార్యనిర్వహణాధికారి ఆకుల సత్య వర్ధనరావు తెలిపారు. అలాగే మండల పరిధి మూలస్థాన అగ్రహారం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మూలేశ్వరస్వామి వారి దేవస్థానం తాలూకు ఆ గ్రామ రెవిన్యూ పరిధిలోని సర్వే నెం. 195/2 రులోని య. 1-06 సెంట్లు, సర్వే నెం. 218 లోని య. 0-88 సెంట్లు, సర్వే నెం. 217లోని య.1-20 సెంట్లు భూములను 2018 సం॥రం నుండి 2021 సం॥రం వరకు 3 సంవత్సరములకు గాను కౌలు అమరకమునకు ఈ నెల 30 తేదీ బుధవారం ఉదయం 11 గంటలకు దేవస్థానం కార్యాలయంలో దేవాదాయ శాఖాధికారుల సమక్షములో బహిరంగవేలం నిర్వహించబడునని ఆలయ కార్యనిర్వహణాధికారి సత్యవర్ధనరావు తెలిపారు. పాట ముఖ్య షరతులకు లోబడి, రైతులు రూ.2000/-లు ప్రధమ ధరావత్తుగా చెల్లించి పాటలో పాల్గొనవలసినదిగా ఆయన కోరారు. మరిన్ని వివరాలకు దేవస్థానం కార్యాలయములో తెలుసుకొనవచ్చునని ఆయన అన్నారు.


# తపాలా ఉద్యోగుల దేశవ్యాప్త నిరవధిక సమ్మె



అమలాపురం: గ్రామీణ తపాలా ఉద్యోగుల జీత భత్యాలు క్రమబద్ధీకరించడానికి నియమించిన కమలేష్ చంద్ర కమిటీ రిపోర్టులోని సానుకూల అంశాలను అమలుచేయాలని కోరుతూ తపాల శాఖలోని అన్ని కార్మిక సంఘాలు ఉమ్మడి కార్యాచరణ సమితి(జెఎసి) మంగళ వారం నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా అమలాపురంలోని ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్, ఫెడరేషన్ ఆఫ్ నేషనల్ పోస్టల్ ఆర్గనైజేషన్, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయిస్, ఇతర సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నుండి నిరవధిక సమ్మెను ప్రారంభించినట్లు జెఎసి ఛైర్మన్ ఎ వెంకటరాజు తెలిపారు. అమలాపురం డివిజన్‌లోని రాజోలు, కొత్తపేట తపాలా ఉద్యోగులతోపాటు అన్ని కేడర్‌లు 600 మందిఉద్యోగులు ఈ సమ్మెలో పాల్గొన్నారు. సమ్మె శిబిరాన్ని ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కల్వకొలను తాతాజీ సందర్శించి తమ మద్దతు తెలియజేసి మాట్లాడుతూ తపాలా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే అమలుచేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జివివి సత్యనారాయణమూర్తి, ఎం ఏకాంబరం, కె మధుసూధనరావు, కెజిఎస్ఎన్ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## పీఠాధిపతి డా॥ఉమర్ ఆలీషాకు
# జీవవైవిధ్య పరిరక్షణ పురస్కారం



పిఠాపురం : పర్యావరణ పరిరక్షణకు విశేష కృషి చేస్తున్న పిఠాపురం శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం పీఠాధిపతి మరియు ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ డా॥ ఉమర్ ఆలీషాకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవవైవిధ్య పరిరక్షణ పురస్కారాన్ని అందించి సత్కరించింది. అంతర్జాతీయ జీవనవైవిద్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఒంగోలులోని రైజ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర పర్యావరణ, అడవులు మరియు శాస్త్ర సాంకేతిక శాఖా మాత్యులు సిద్దా రాఘవరావు చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అంద జేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సిద్దా మాట్లాడుతూ భూమిపై నివసిస్తున్న కంటికి కనిపించని జీవరాశులు సైతం మానవుల జీవన వైవిద్య విధానానికి తోడ్పడుతుంటే మనిషి మాత్రం తన స్వార్ధ చింతనతో ఈ జీవరాశిని అంతమొందించడానికి ఏమాత్రం వెనకడుగు వెయ్యడం లేదని వాపోయారు. పరస్పర ఆధారిత జీవరాశిని పరిరక్షించుకోకపోతే జీవరాశి మధ్యఉన్న అనుసంధానం తెగిపోయి ప్రకృతి ప్రసాదించే వనరులు కోల్పోయే ప్రమాదముందని గుర్తుచేసారు. ఈ సందర్భంగా సభాస్థలి వద్ద ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ఏర్పాటు చేసిన బయో డైవర్శిటీ స్టాల్‌ను మంత్రి సందర్శించి ట్రస్ట్ సేవలను అభినందించారు. అనంతరం పురస్కార గ్రహీత డా॥ ఉమర్ ఆలీషా మాట్లాడుతూ నేటి సమాజంలో కాలుష్య కోరల్లో చిక్కు కుంటున్న మానవులను కాపాడేందుకు, జీవరాశుల మనుగడను సంరక్షించేందుకు, జీవవైవిద్యాన్ని పెంపొందించేందుకు తమ పీఠం ఎల్లపుడూ ముఖ్య భూమిక పోషిస్తుందని అన్నారు. పంచభూతాల్లో ఒకటైన నీటిని వృధా చేయకూడదని, అలాగే ఇంకుడు గుంతలు త్రవ్వి నీటి నిల్వలు సంరక్షించుకోవాలని పిలుపు నిచ్చారు. ప్రతి వ్యక్తీ ఇంటికి ఒక మొక్క చొప్పున నాటి పరిరక్షించాలని, నాటే ప్రతి మొక్కా ఒక్కో ఆక్సిజన్ సిలెండర్‌లతో సమానమని తెలిపారు. ఈ విధంగా చేయడం వలన భావి తరాలకు మంచి పర్యావరణాన్ని అందించ గలిగిన వారమౌతామని అన్నారు. అంతర్జాతీయ జీవవైవిద్య పరిరక్షణ దినోత్సవం సంద్భంగా ఈ పురస్కారం తమ ట్రస్ట్‌కు లభించడం తనకెంతో ఆనందం కలిగించడంతో పాటు పర్యావరణ పరిరక్షణ విషయంలో తమ బాధ్యతను మరింత పెంచిందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కొండపి శాసన సభ్యులు వీరాంజనేయ స్వామి, ఆంధ్రప్రదేశ్ బయో డైవర్శిటీ బోర్డ్ ఛైర్మన్ ఎస్.బి.ఎల్. మిశ్రా, కార్యదర్శి సతీష్ కుమార్ కౌశిక్, డైరెక్టర్ డా॥తులసీరావు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ ముఠాలపై అప్రమత్తత అవసరం

తాళ్లరేవు: అపరిచితులు, వివిధ అంతర్ ముఠాల్లో గ్రామాల్లో సంచరిస్తున్నారని టీవీల్లో వస్తున్న వదంతులను నమ్మవద్దని, వాటిపై అప్రమత్తంగా మెలగాలని కోరంగి ఎస్ఐ వి సుమంత్ విజ్ఞప్తి చేశారు. మతిస్థిమితం లేక అయిన వారి ఆదరణ కోల్పోయిన కొంతమంది వ్యక్తులు మండలంలో సంచరిస్తున్నారని, వారిని అపరిచిత వ్యక్తులుగా భావించి దాడులకు పాల్పడడం సరికాదన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారమివ్వాలని అన్నారు. వదంతులతో అమాయకులపై అమానుషంగా ప్రవర్తించడం మానవత్వం కాదన్నారు. దీనితోపాటు దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఖాళీగా ఉండే ఇళ్ళను లక్ష్యంగా చేసుకుని దొంగతనానికీ పాల్పడ తారన్నారు. ఊరికి వెళ్లే సమయంలో బంగారం, నగదు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాత్రి సమయాల్లో ఆరు బయట నిద్రించే వారు తమ ఇళ్ళకు తాళాలు వేసుకోవాలని సూచించారు.

# టెంట్లు తప్పనిసరిగా ఉపయోగించాలి

గొలుగొండ : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో టెంట్లు తప్పనిసరిగా ఉపయోగించాలని ఏపిఒ సుప్రియ తెలిపారు. మండలంలో మంగళవారం పాకలపాడు, జోగుంపేట, గొలుగొండ, పాతమల్లంపేట, చీడిగుమ్మల, చోద్యం, నాగాపురం గ్రామాల్లో చేపడుతున్న పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి కావడంతో వడదెబ్బ తగలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా టెంట్లు కూలీలు ఉపయోగించాలలి కోరారు. కూలీలను టెంట్లు వెంట తెచ్చుకునేటట్లు విఆర్‌పిలు చూడాలన్నారు.ఉదయం తొమ్మిది గంటలకు పనులు ముగించి సాయంత్రం 3 గంటలకు పనులు చేపట్టాలని కూలీలకు సూచిస్తున్నామని తెలిపారు.

# సాధికార సర్వే ఏకాగ్రతపై శిక్షణా తరగతి




ఆలమూరు : సాధికార సర్వేతో సామాజిక, ఆర్థిక, కుల సర్వే ఏకీకృతం చేయడంపై స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మంగళ వారం తహశీల్దార్ కె.పద్మావతి ఆధ్వర్యంలో విఆర్వోలు, విఆర్‌ఏలతో శిక్షణా తరగతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సర్వేపై పలు సూచనలు చేయడం ద్వారా అవగాహన కల్పించారు. ఈ నెలాఖరుకు ఈ సర్వేను పూర్తి చేయాలని తహశీల్దార్ పద్మావతి ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ పి.వి.ఎస్.ఆర్. కృష్ణమూర్తి, ఆర్.ఐ. ఎమ్. జానకిరాఘువ, ఎ.ఎస్.ఓ. హరికృష్ణ, విఆర్వోలు, విఆర్‌ఏలు పాల్గొన్నారు.

# ప్రభుదాసు మృతికి సంతాపం

అమలాపురం: బిజెపి ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు మాకే ప్రభుదాసు(48) ఆకస్మికంగా వడదెబ్బకు మంగళవారం మధ్యాహ్నం మృతి చెందినట్లు పట్టణ బిజెపి అధ్యక్షులు యర్రమిల్లి పాండురంగారావు తెలిపారు. ఆయనకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ప్రభుదాసు రెండువేల సంవత్సరం నుండి బిజెపిలో పట్టణ కార్యదర్శిగా జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులుగా జిల్లా కార్యవర్గ సభ్యునిగా బాధ్యతులు నిర్వహించారు. ప్రభుదాసు భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించినవారిలో నాయకులు పాండు రంగరావు, ఆర్‌వి నాయుడు, ముదునూరి రంగరాజు, మోకా వెంకట సుబ్బారావు, సంసాని వెంకటరత్నకుమార్, చిట్టూరి రాజేశ్వరి, డా.పెయ్యల శ్యామ్‌ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# విజిలెన్స్ దాడుల్లో అధికంగా పట్టుబడ్డ వంటనూనె



తూర్పుగోదావరి జిల్లా: కొత్తపల్లి : కొత్తపల్లి మండలం ఉప్పాడ సెంటర్లో మంగళవారం మధ్యాహ్నం సుమారు 10 గంటల సమయంలో విజిలెన్స్ అధికారులు దాడి విజిలెన్స్ అధికారి ఏ. ఎస్. ఓ. పీతల సురేష్ తెలిపిన వివరాల ప్రకారం ఉప్పాడ సెంటర్లో లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తున్నారని డి.ఎస్.ఓ కి సమాచారం వచ్చిందని డి.ఎస్.ఓ చెప్పిన వివరాల ప్రకారం మేము ఉప్పాడ రావడం జరిగిందని ఉప్పాడ లో లక్ష్మీ వెంకటేశ్వరా కిరణ స్టోర్, వరసిద్ధి వినాయక జనరల్ స్టోర్ షాపులపై సోదాలు చేయగా వంట నూనె, పంచదార అధికంగా గుర్తించామని చెప్పారు లక్ష్మివెంకటేశ్వర కిరణ స్టోర్ లో వంటనూనె 1199 కేజీల ఉన్నట్టు గుర్తించామన్నారు వరసిద్ధి వినాయక జనరల్ స్టోర్లో లో 1545 కేజీల వంటనూనె ఉన్నట్లుగా గుర్తించే చెప్పారు, రూల్స్ ప్రకారం 500 కేజీలు ఉండాల్సిన ఉండగా అధికంగా ఉండటంతో వంటనూనె సీజ్ చేసి అధికారులు స్వాధీనం చేసుకున్నారు బుధవారం లక్ష్మీ వెంకటేశ్వర కిరణ స్టోర్ జనరల్ స్టోర్, వరసిద్ధి వినాయక జనరల్ స్టోర్ ఇద్దరిని జాయింట్ కలెక్టర్ కోర్టులో బుధవారం ప్రవేశపెడతామని ఏ. ఎస్. ఓ. పీతలు సురేష్ పేర్కొన్నారు ఒక్కరూ వ్యాపారం చేసేవాళ్ళు లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని బిల్ పెట్టుకుని సరుకు తీసుకోవాలని స్టాక్ బోర్డు తప్పనిసరిగా ఉండాలని వినియోగ దారుడికి బిల్లు తప్పనిసరిగా ఇవ్వాలని ఏ ఎస్ ఓ పీతల సురేష్ తెలియపరిచారు ఈ బృందంలో కొత్తపల్లి మండ లం ఎం .ఎస్ .ఓ. ఏ. తాతారావు, కరప బి .సుబ్బారావు, కాకినాడ సిటీ సూరిబాబు, మండల ఆఫీసర్లు 15 తారీకు వరకు రేషన్ షాపులపై సోదాలు జరుగుతాయని తెలియజేశారు,.

# స్నాక్స్‌గా బాదం తీసుకోండి



విశాఖపట్నం: డయాబెటిక్ నియంత్రణకు, గుండె జబ్బుల నుంచి దూరంగా ఉంచేందుకు బాదంపప్పు తోడ్పడుతుందని ప్రముఖ ఆహార నిపుణురాలు ఎన్.బి.హరిణి అన్నారు. మంగళ వారం స్థానిక హోటల్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఇటీవల కాలంలో గుండె సంబంధిత వ్యాధులు, ఇతర వ్యాధులు విజృంభించడం ఆందోళన కలిగిస్తుందని చెప్పారు. వీటి నుంచి రక్షణ కోసం గుప్పెడు బాదంపప్పును ఆహారంగా తీసుకోవాలని, ఆహారానికి, ఆహారానికి మధ్య స్నాక్స్ రూపంలో బాదంను తీసుకోవడం అలవాటు చేసుకోవాలన్నారు. బాదంలో పోషక పదార్ధాలతో పాటు ప్రోటీన్లు, కొవ్వు పదార్ధాలు పుష్కలంగా వుంటాయని అన్నారు. బాదంతో పాటు పళ్ళు, తాజా కూరగాయలు తినడం వలన ఏ విధమైన అనారోగ్యానికి గురికాకుండా వుండవచ్చని వెల్లడించారు.

## పెనికేరు దేవస్థానముల భూములు కౌలు వేలం

ఆలమూరు : ఆలమూరు మండలంలోని పెనికేరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ ఇష్టకాంతేశ్వర స్వామి వారి దేవస్థానం భూమి, అలాగే శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానం భూములను 2018-19 సం॥రం నుండి 2020-21 సం॥రం వరకు మూడు సంవత్సరములు కౌలు అమరకమునకు గాను బహిరంగ వేలం పాట నిర్వహించబడుచున్నట్లు ఆలయాల కార్యనిర్వహణాధికారి ఆకుల సత్యవర్ధనరావు తెలిపారు. ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ యిష్టకాంతేశ్వరస్వామి వారి దేవస్థానము తాలూకు పెనికేరు గ్రామ రెవిన్యూ సర్వే నెం. 44/1 లో వున్న య. 2-42 సెంట్లు సర్వే నెం.143/1లో వున్న య. 4-33 సెంట్లు భూమిని 2018 సం॥రం నుండి 2021 సం॥రం వరకు మూడు సంవత్స రములకు కౌలు అమరకమునకు గాను ఈ నెల 30వ తేదీ ఉదయం 9 గంటలకు, అలాగే శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానం తాలూకు పెనికేరు రెవిన్యూ పరిధిలో సర్వే నెం. 157లో వున్న య.3-28 సెంట్లు భూమిని 2018 సం॥రం నుండి 2021 సం॥రం వరకు మూడు సంవత్సరములకు గాను కౌలు అమరకమునకు గాను ఈ నెల 30వ తేదీ ఉదయం గం. 9-30 ని॥లకు పెనికేరు దేవస్థానం కార్యాలయం వద్ద దేవాదాయ శాఖాధి కారుల సమక్షములో బహిరంగవేలంపాట నిర్వహించబడునని, పాట ముఖ్య షరతులకు లోబడి పాటకు ముందు రూ.2000/-లు ప్రధమ ధరావత్తుగా చెల్లించి రైతులు పాటలో పాల్గొనవలసినదని ఆయన వివరించారు. మరిన్ని వివరాలకు దేవస్థానం కార్యాలయములో తెలుసుకొనవచ్చును.

## ఆన్‌లైన్ విధానం రద్దు చేయాలి

అనకాపల్లి .... రాష్ట్రంలో వికలాంగులకు ఇచ్చే పరికరాల కోసం ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకునే విదానాన్ని రద్దుచేయాలని విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు పాత్రపల్లి వీరుయాదవ్ డిమాండ్ చేసారు. రాష్ట్ర వికలాంగుల కార్పరేషన్ ఛైర్మెన్ "గోనుగుంట్ల.కోటేశ్వర్" రావు నిన్న విశాఖపట్టనం పెద్దవాల్తేర్లో ఉన్న "జిల్లా వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖను సందర్శించారు. ఈ సంధర్భంగా (మా సంస్థ) "విభిన్న ప్రతిభావంతులు సంక్షేమ సంఘం"- రి, వ్యవస్థాపక అధ్యక్షులు "పాత్రపల్లి. వీరు యాదవ్ "రాష్ట్ర వికలాంగుల కార్పరేషన్ ఛైర్మెన్" గారిని కలిసి వికలాంగుల సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగినది. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్టంలో ఉన్న వికలాంగులు అందరు నేడు "వికలాంగుల పరికరముల" కొరకు దరఖాస్తు చేసుకొనే విషయంలో ఈ మధ్యకాలంలో గవర్నమెంట్ ప్రవేశ పెట్టినటువంటి ఆన్‌లైన్ విధానం వలన తీవ్ర ఇబ్బందులు ఎదురుకొంటున్నారని తక్షనమే ఈ ఆన్‌లైన్ విధానాన్ని రద్దు చెయ్యాలని తెలియచేసారు. వికలాంగుల పరికరములు "ట్రైసైకిల్ వీల్ చైర్ చెవిటిమెషన్ చేతికర్రలు" మెదలగు వాటి కోసం నిస్సహాయులైన వికలాంగులు బహుల అంతస్తుల్లో ఉన్న ఇంటర్‌నెట్‌ల చుట్టూ తిరగలేక పోతున్నారని అంతేకాకుండా పరికరముల కొరకు ఆన్‌లైన్ చేసుకొనుటకు ఎంతో ప్రయాసపడి వెలుతుంటే అక్కడ ఆన్‌లైన్ లో లబ్ధిధారునికి ఈమెయిల్ ఉండాలనడం ఈమెయిల్ ఉండాలంటే కచ్చితంగా రాష్టంలో ప్రతి వికలాంగునికి సెల్ ఫోన్ ఉండాలి. సెల్ ఫోన్ ఉంటేనే ఈ రోజుల్లో ఈమెయిల్ క్రియేట్ అవుతుందని. నిరుపేద వికలాంగులు, నిస్సహాయులైన వికలాంగులు కేవలం మంచానికె పరిమితమైన వికలాంగునికి ఒక "వీల్ చైర్" కావాలన్నా ఈ ఆన్‌లైన్ విధానం వలన తీవ్ర ఇబ్బందులు ఎదురుకొంటున్నారని తెలచేసారు. కనుక మనవతా ద ృక్పదంతో ఆలోచించి మా తోటి వికలాంగుల పరికరముల కొరకు ఆన్‌లైన్ విధానాన్ని రద్దు చేసి పాత పద్ధతినే కొనసాగించాలని వినతి పత్రం సమర్పించడమైనది.

# వదంతాలు నమ్మవద్దు

యానాంః తీర ప్రాంత గ్రామాలలో సైకో వదంతులను నమ్మ వద్దని యానాం ఎస్పీ నితిన్ గౌహల్, సిఐ గిడ్ల సత్యనారాయణలు తెలిపారు. స్థానిక ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సావిత్రినగర్, గిరియంపేట, దరియలతిప్ప మత్స్యకా గ్రామాల్లో ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా వవదంతులు జరుగుతున్నాయన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన అంతర్ ముఠాల సభ్యులు పిచ్చివాళ్లలా వచ్చి పిల్లలను ఎత్తుకుపోతున్నారని అంటూ సామాజిక మాధ్యమాలలో ఇటీవల విపరీతంగా సాగుతున్న విషయం ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తోంది. ఇలాంటి అంతర్ ముఠాలకు చెందిన సభ్యులు యానాం ప్రాంతానికి చెందిన గ్రామాలలో సంచరిస్తున్నారని, మడ అడవుల నుంచి వచ్చి పిల్లలలను ఎత్తుకుపోయేందుకు వస్తున్నారవి వదంతులు దావానలంలా వ్యాపించడంతో మూడు గ్రామాలలో ప్రజలు రాత్రంతా కర్రలు చేతబట్టుకుని వీధులలో పహారాగా తిరుగుతూ గడుపుతున్నారు. దరియలతిప్ప పోలీసు ఔట్ పోస్ట్‌కు ఫోన్ చేసి ఒక నల్లటి వ్యక్తి నగ్నంగా పరిగెత్తాడని సావిత్రినగర్‌లో వ్యక్తులు ఫిర్యాదు చేయడంతో బీట్ పోలీసులు గ్రామంలో గస్తీ తిరిగారు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో యానాం ఎస్పీ ప్రజలకు ఈ వదంతులు నమ్మవద్దని పిలుపునిచ్చారు. మన జిల్లాకు యానాంకు ఎలాంటి అంతర్ ముఠాలు రాలేదని, ఈ విషయంలో ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురి కావలసిన పని లేదన్నారు. టీవీలో వచ్చిన ప్రసారాలు, పుకార్లు నమ్మవద్దని అన్నారు. ఉద్దేశ పూర్వకంగా ఇలాంచచి ప్రచారాలు చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వారి గురించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తప్ప వారిపై దాడి చేసి కొట్టరాదన్నారు. తీర ప్రాంత గ్రామాలలో నెలకొన్న భయాందోళనలు తొలగించడానకి రెవెన్యూ అధికారు సహకారంతో మైక్ ద్వారా ప్రచారం చేయాలని సిఐ గిడ్ల సత్యనారాయణను ఎస్పీ ఆదేశించారు. రాత్రి గ్రామాలలో మైక్ ద్వారా ప్రచారం చేస్తూ అన్ని గ్రామాలలో పోలీసు భద్రత ఏర్పాటు చేశారు.

# విజయభాను

## సంపాదకీయం

# భగ్గుమన్న పెట్రో మంట

పెట్రోలు, డీజిల్ ధరలు మళ్ళా భగ్గుమనడంతో సామాన్యులపై ప్రత్యక్ష, పరోక్ష భారం పడుతున్నది. పెట్రోలు భారం పెరుగడానికి సహేతుక కారణాలు ఉన్నప్పటికీ, ప్రభుత్వం తనవంతుగా ఎంతవరకు నీతిబద్ధంగా, బాధ్యతాయుతంగా ఉన్నదనే ప్రశ్నలు కూడా తలెత్తుతున్నాయి. సౌదీ అరేబియా, రష్యా సారథ్యంలోని చమురు ఎగుమతి దేశాలు ధరలు పెంచాయి. వెనెజులా దేశంలో ఉత్పత్తి తగ్గింది. ఇరాన్‌తో ఒప్పందం నుంచి బయటకు వస్తున్నట్టు అమెరికా అధ్యక్షు డు ట్రంప్ ప్రకటించారు. దీంతో ఇరాన్ మెడపై ఆంక్షల ఖడ్గం వేలాడుతున్నది. ఇరాన్ నుంచి చమురు సరఫరా తగ్గితే ఆ ప్రభావం ధరలపై ఉంటుంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి బలహీన పడటం వల్ల కూడా ధర పెరుగడానికి దారితీసింది. ఈ కారణాలను కాదనలేం. మార్కెట్ హెచ్చుతగ్గులకు అనుగుణంగా వస్తువుల ధరలు మారడం సహజమే. కానీ మొదట్లో శిలాజ ఇంధనాల ధరలపై నియంత్రణ వ్యవస్థ ఉండేది. ధరలు పెరిగినప్పుడు ప్రభుత్వం తనవంతు బాధ్యతగా ఆదుకునేది. ప్రభుత్వరంగ సంస్థల ద్వారా ప్రజలపై భారం పడకుండా చూసేది. కానీ ఆర్థిక విధానాల మార్పు వల్ల ప్రభుత్వం నియంత్రణ వ్యవస్థను తొలిగించి, మార్కెట్‌ను బట్టి హెచ్చు తగ్గులుంటాయని తేల్చింది. అదే ప్రభుత్వ విధానమైతే, ఆ బాటలోనే నడువాల్సింది. కానీ అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు తగ్గినప్పుడు, ఇక్కడ తగ్గించకుండా, పెంచడానికి మాత్రం కారణాలను చూపుతున్నది. ఈ వ్యవహారంలో మొదటినుంచి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ద్వంద్వనీతి సమర్థనీయంగా లేదు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు పెరిగినప్పుడు, తదనుగుణంగా పెట్రోలు ధరలు పెంచుతున్నది. కానీ అదే అంతర్జాతీయ మార్కెట్‌లో ఇంతకాలం ధరలు భారీగా తగ్గి పోయినప్పుడు, ఆ మేరకు సామాన్యులకు ఊరట కల్పించలేదు. 2013లో చమురు ధరలు బ్యారెల్‌కు 110 డాలర్లు ఉండేది. అవి క్రమం గా తగ్గుతూ 25 డాలర్లకు చేరాయి. అప్పు డు అదే మేర ధరలను తగ్గిస్తూ పోతే, వినియోగదారులు సంతోషించేవారు. ఇప్పుడు పెంచినా బాధపడేవారు కాదు. అందుకు ప్రభుత్వాన్ని ప్రశ్నించలేకపోయేవారు. 2014 నవంబర్ నుంచి 2016 జనవరి వరకు అంతర్జాతీయం గా ముడి చమురు ధరలు భారీగా క్షీణించాయి. కానీ నరేంద్ర మోదీ ప్రభుత్వం తదనుగుణంగా పెట్రోలు ధరలను తగ్గించలేదు. అందుకు బదులుగా తొమ్మిదిసార్లు ఎక్సైజ్ సుంకాన్ని పెంచుకుంటూపోయింది. ఇప్పుడు అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు పెరిగినప్పుడు, పెంచిన ఎక్సైజ్ సుంకాన్ని తగ్గిస్తే వినియోగదారులకు భారం తగ్గుతుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ధర తక్కువగా ఉన్నప్పుడు, ఎక్సైజ్ సుంకం పెంచి లబ్ధి పొందినందున, ఇప్పుడు ధరలు పెరిగినప్పుడు ఆ అదనపు భారం మోయాలని ప్రజలు కోరుకోవడంలో తప్పేమీలేదు. అది ప్రభుత్వ నైతిక బాధ్యత. అంతర్జాతీయ మార్కెట్‌లో హెచ్చుతగ్గులూ అంటూ పెట్రోలు, డీజిల్ ధరలను పెంచడం సాగుతున్నది. కానీ ఈ విషయంలో పారదర్శకత పాటించడం లేదనే ఆరోపణలున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా ధరలు ఎప్పటికప్పుడు పెంచడానికి అనుసరిస్తున్న విధానాన్ని స్పష్టంచేసి, సందేహాలకు అతీతంగా వ్యవహరించాలె. ధరల నియంత్రణ వ్యవస్థ నుంచి పెట్రోలు, డీజిల్ ధరలను తొలిగించినట్టు చెబుతున్న ప్రభుత్వం రాజకీయ కారణాల వల్ల ధరలను నియంత్రించడమేమిటి? కర్ణాటక ఎన్నికలు సాగుతున్నప్పుడు ధరలు పెరుగకుం డా కృత్రిమంగా కట్టడి చేసింది. ఎన్నికలు ముగియగానే భారీగా పెరుగనిస్తున్నది. ఇది ప్రజలను మోసం చేయడమే కాదా! అసోచాం, ఫిక్కి వంటి వ్యాపారవర్గాలు పెట్రోలు, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించాలని, దీనిని జీఎస్టీలో చేర్చే విషయం పరిశీలించాలని కోరడం గమనార్హం. పెట్రోలు, డీజిల్ ధరలు పెరుగడం ద్రవ్యోల్బణానికి దారి తీస్తుందనే ఆందోళన వ్యక్తమవుతున్నది. జీఎస్టీ పేర ప్రజలపై భారం మోపుతున్న ప్రభుత్వం పెట్రోల్‌ను మాత్రం ఆ పరిధిలోకి తేకపోవడం లేదనే భావన ప్రజలలో కూడా ఉన్నది. పెట్రోలు వినోద సాధనం కాదు. అన్నివర్గాలకు అవసరం. అందువ ల్ల సాధారణ వస్తువుగా గుర్తించి జీఎస్టీ విధించవచ్చు. జీఎస్టీ ఉన్నతస్థాయి అంచెలో చేర్చినా పెట్రోలు ధర భారీగా తగ్గుతుంది. విదేశాలతో పోలిస్తే మన దేశంలో పెట్రోలు ధర ఎక్కువ. ఇరుగుపొరుగున ఉన్న సార్క్ దేశాలతో పోల్చినా మన ప్రభుత్వం పెట్రోలుపై అధికంగా వడ్డిస్తున్నది.



శ్రీకాకుళం 80 అడుగుల రోడ్డులో శ్రీకాకుళం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణలో జిల్లా తెలుగుదేశం పార్టీ మినీ మహానాడు లో పాల్గొన్న గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు, జిల్లా ఇంచార్జీ మంత్రి పితాని సత్యనారాయణ,జడ్పీ ఛైర్మన్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్యనాయుకులు, భారీ సంఖ్యలో పాల్గొన్న కార్యకర్తలు.

## పెట్రో ధరలపై దృష్టి సారించాం: అమిత్‌షా

న్యూఢిల్లీ: కర్ణాటక ఎన్నికలకు ముందు 19 రోజుల పాటు పెంచని పెట్రోల్, డీజిల్ ధరలను అమాంతం మూడుసార్లు పెంచేయడంతో వినియోగదార్లు విలవిలలాడుతున్నారు. ఈ పరిణామాలపై బీజేపీ అధ్యక్షుడు అమిత్‌షా స్పందించారు. ఎన్డీఏ ప్రభుత్వం నాలుగేళ్లలో సాధించిన విజయాలను మంగళవారంనాడు మీడియా సమావేశంలో ప్రస్తావించిన అమిత్‌షా పెట్రో ధరల పెరుగుదలపైనా మాట్లాడారు. చమురు ధరల పెరుగుల విషయాన్ని ప్రభుత్వం సీరియస్‌గానే తీసుకుందని చెప్పారు. ఆయిల్ కంపెనీల అధికారులతో పెట్రోలియం మంత్రి బుధవారంనాడు సమావేశమవుతారని ఆయన తెలిపారు. ధరల తగ్గుదలకు సంబంధించి ఒక ఫార్ములా రూపొందించే ప్రయత్నంలో కూడా కేంద్రం ఉందని అమిత్‌షా వివరించారు.

## ఈ విషయంలో సక్సెస్ అవుతాం: ఎమ్మెల్యే అనిత

విశాఖపట్నం: ఏపీ ప్రజలు కోరుకుంటున్న ప్రత్యేక హోదాను కేంద్రం ఎప్పటికైనా ఇచ్చి తీరాల్సిందేనని టీడీపీ ఎమ్మెల్యే అనిత అన్నారు. తెలుగుదేశం పార్టీ ధర్మపోరాటం దీక్షలతో కేంద్రంపై తప్పకుండా ఒత్తిడి పెరుగుతుందని ఆమె అన్నారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ ప్రత్యేక హోదా అనేది రాష్ట్ర ప్రజలందరూ కోరుకుంటున్నారని, అందుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలనే పోరాటం చేస్తున్నట్లు ఆమె చెప్పారు. ఈ విషయంలో సక్సెస్ అవుతామని తమకు పూర్తి నమ్మకం ఉందనన్నారు. తాము చేస్తున్న పోరానికి అన్ని విధాల సహకారం అవసరమని... ఇందుకోసం అన్నివర్గాలవారిని ఆహ్వానిస్తున్నామని అనిత పేర్కొన్నారు. తమకు ప్రతిపక్షం కూడా సహకరించాలని కోరారు. వైసీపీ మాత్రం తమ కేసులు మాఫీ చేసుకోవడం కోసమో, సొంత ఎజెండాలతో ముందుకు వెళుతుందని, కేంద్రాన్ని ఒక్క మాట కూడా విమర్శించడం లేదని, వైసీపీ తీరుపై ఎమ్మెల్మే ధ్వజమెత్తారు. ప్రధానంగా రాష్ట్ర భవిష్యత్తు కోసమే టీడీపీ ధర్మపోరాటం చేస్తోందని, మిగిలిన పార్టీలు రాష్ట్ర ప్రయోజనాల కోసం కలిసిరాకపోగా బీజేపీని విమర్శించే పరిస్థితి కనిపించడంలేదని అనిత తీవ్ర స్థాయిలో విమర్శించారు.

## బీజేపీ నేతల ఇళ్లల్లో క్యాష్ ఫుల్

### ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి ఆరోపణ


హైదరాబాద్ : మోసకారి నరేంద్ర మోదీ రాక్షస పాలనకు నాలుగేళ్లు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా మే 26న రణ శంఖారావం పూరించనున్నామని ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షుడు ఎన్. రఘువీరారెడ్డి తెలిపారు. ఇందిరాభవన్‌లో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీజేపీపై ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్‌కు 10 సంవత్సరాల ప్రత్యేక హోదా, 100 రోజుల్లో నల్లధనం వెలికితీస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. బ్యాంకులను మోసం చేసిన మోదీ సన్నిహితులు నీరవ్ మోదీ, విజయ్ మాల్యా, లలిత్ మోదీలు విదేశాల్లో దర్జాగా ఉన్నారన్నారు. రఫెల్ యుద్ధ విమానాల కొనుగోళ్లలో అవినీతి, వ్యాపం కుంభకోణం మోదీ హయాంలోనే వెలుగు చూశాయన్నారు. పెద్ద నోట్ల రద్దు పెద్ద కుంభకోణం. దీనివల్ల బ్యాంకింగ్ వ్యవస్థ అస్తవ్యస్తమైంది. బ్యాంకుల్లో క్యాష్ నిల్, బీజేపీ నేతల ఇళ్లల్లో క్యాష్ ఫుల్‌గా పరిస్థితి మారింది. దళిత, ఎస్టీ, మైనారిటీలను రెండో శ్రేణి పౌరులుగా మోదీ ప్రభుత్వం చూస్తోంది. మహిళలు, బాలికలకు రక్షణ కొరవడింది. పార్టీ ఫిరాయింపు చట్టాన్ని తుంగలో తొక్కి గోవా, మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్, కర్ణాటకలో ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచి ఎమ్మెల్యేలను కొన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలను అనూహ్యంగా పెంచుతున్నారు. రాజ్యాంగ వ్యవస్థలను తమ గుప్పిట్లో పెట్టుకున్నారు. మోదీ పాలన రాక్షస పాలన. దీన్నిఅంతమొందించాలని ప్రజలకు రఘువీరా పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ ముక్త్ భారత్ సాధ్యం కాదని, మోదీ ముక్త్ బీజేపీ కోసం ఆ పార్టీకి చెందిన వారే ఎదురుచూస్తున్నారని వెల్లడించారు. రైతుల విషయంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ప్రేక్షక పాత్ర వహిస్తున్నాయని ధ్వజమెత్తారు.

40 వేల కోట్ల రూపాయల రొయ్యలను మన దేశ రైతులు ఎగుమతి చేస్తే, అందులో సగం రాష్ట్ర రైతులే ఎగుమతి చేశారని తెలిపారు.

## ఒడిశాలో నల్లచిరుత

భువనేశ్వర్: ఒడిశాలోని సుందర్‌గఢ్ అటవీప్రాంతలో అరుదైన నల్ల చిరుత కనిపించినట్లు అటవీ అధికారులు తెలిపారు. అటవీ డివిజన్‌లోని గర్జన్‌పహాడ్ రిజర్వ్ అడవిలో ఏర్పాటు చేసిన కెమెరాలో నల్లచిరుత సంచరిస్తున్న దృశ్యాలు నమోదైనట్లు వారు ధ్రువీకరించారు. దేశంలో అంతకుముందు కేరళ, కర్ణాటక, తమిళనాడు, అసోం, అరుణాచల్‌ప్రదేశ్‌తో సహా ఎనిమిది రాష్ట్రాల్లో నల్లచిరుత కనిపించగా.. తాజాగా ఒడిశా ఆ జాబితాలోకి చేరింది. 22 ఏళ్ల క్రితమే ఒడిశాలోని ఫూల్‌బని,



సిమ్లిపాల్ అడవుల్లో నల్లచిరుతలు కనిపించినట్లు ప్రచారంలో ఉన్నా ఆ సమయంలో కెమెరాలు లేకపోవడం వల్ల వాటిని నిర్ధారించలేదు.

## సమీక్షం

### స్వార్థపరులు ప్రజలకు మంచి చేయరు

స్వార్థం అనేది మనిషికి ఉండే దుర్గుణాలలో ఒకటి. స్వార్థం వీడితే మనిషి మనస్సు దైవత్వంతో నిండిపోతుంది. అయితే నేడు అందరిలోనూ స్వార్థం ఎక్కువైపోయింది. దేశాన్ని నడిపించే నాయకులు, అధికారులు స్వార్థంతో దేశప్రగతికి తూట్లు పొడుస్తున్నారు. నాయకులు, అధికారులు స్వార్థచింతన మానితే మనదేశం బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతుంది. తమ వారికి మాత్రమే మేలు జరిగే పథకాలను ప్రవేశపెడుతున్నారు. తమకు అనుకూలమైన చట్టాలు చేస్తున్నారు. ఆ పార్టీ ఈ పార్టీ అవి ఏమీ లేదు. అంతా దొంగలే. ఖరీదయిన ఖద్దరు దొంగలు కాబట్టి మనం నాయకులను ఎన్నుకొనేటప్పుడు మంచి వ్యక్తిత్వం, సేవా దృక్పథం ఉన్నవారిని ఎన్నుకోవాలి. అప్పుడు మనకు మేలు కలుగుతుంది. రాజకీయ నాయకులు తమ విధులను నిజాయితీగా నిర్వర్తిస్తే అధికారులు కూడా సక్రమంగా పనిచేస్తారు. కానీ నేటి నాయకులు ఎన్నికలలో విపరీతంగా ధనాన్ని ఖర్చు చేసి అధికారంలోకి వచ్చాక దానికి పదిరెట్లు ప్రజాధనాన్ని స్వాహా చేస్తున్నారు. ప్రజలు కూడా నోట్లకి ఓట్లను అమ్ముకుంటున్నారు. స్వార్థపరులగు రాజకీయ నాయకుల గురించి ఓ శతకకవి ఇలా వ్రాశాడు.

'క్రూరమృగము నడవి గూల్చ వేటయగును
క్రూరు నూర గూల్చ నేరమగును
స్వార్థపరులు చేయు చట్టము లిట్లుండు
త్రిపురనేని వాణి తెలుగుబాణి'

...కవితా రచన
వడ్లమాని అన్నపూర్ణ

## పంచాంగం


మాసం : జ్యేష్ట ; తిథి: నవమి రా.10.02; పుబ్బ రా.10.48; ఉ.వ.7.34ల 9.05.

బుధవారం 23-05-2018

**మేషం** : ఆర్థిక విషయాల్లో ఒకడుగు ముందుకు వేస్తారు. క్రయ విక్రయ రంగాలలోని వారికి నూతన ఉత్సాహం కానవస్తుంది. కాంట్రాక్టర్లకు అధికమైన ఒత్తిడి తప్పదు. వాహన విషయంలో సంతృప్తి కానవస్తుంది. స్థిరాస్తి క్రయ విక్రయాలకు సంబంధించి ప్రముఖులతో సంప్రదింపులు జరుపుతారు. **వృషభం** : మీ కళత్ర మొండి వైఖరి, కుటుంబీకుల పట్టుదల మనశ్శాంతిని దూరం చేస్తాయి. ఇంటర్వ్యూలలో శ్రద్ధ వహించండి. విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండాలి. విద్యార్థులు ఉన్నత విద్యల కోసం విదేశాలు వెళ్లేందుకు మార్గం సుగమవుతుంది. ఇతరుల ఆంతరంగిక విషయాలలో తలదూర్చకండి. **మిథునం** : రావలసిన బకాయిల విషయంలో మెళుకువ అవసరం. సోదరీ, సోదరులతో ఏకీభావం కుదరదు. ఐరన్, సిమెంట్, కలప రంగాలలో వారికి చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాలు వాయిదా పడటం మంచిదని గమనించండి. లీజు, ఏజెన్సీ, నూతన కాంట్రాక్టులు అనుకూలిస్తాయి. స్నేహ పరిచయాలు విస్తరిస్తాయి. **కర్కాటకం** : ఆహార వ్యవహారాలలో మెళుకువ వహించండి. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. స్త్రీలకు పనివారలతో ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. మీ యత్నాలకు సన్నిహితుల ప్రోత్సాహం, సహకారం అందిస్తారు. ఖర్చులకు సరిపడు ఆదాయం సమకూర్చుకుంటారు. **సింహం** : మీ ఆదాయానికి మించి ఖర్చులు అధికమవుతాయి. మీ సంతానం చదువుల్లో బాగా రాణిస్తారు. నిర్మాణ పథకాలలో పురోభివృద్ధి కానవస్తుంది. ఉద్యోగస్తులు తోటివారి కారణంగా అధికారులతో మాటపడవలసి వస్తుంది. షేర్ మార్కెట్ రంగాల వారికి సామాన్యం. పండ్లు, పూలు, కూరగాయల వ్యాపారస్తులకు లాభదాయకం. **కన్య** : లిటిగేషన్ వ్యవహారాలలో జాగ్రత్త వహించండి. ధనం సమయానికి అందుట వలన సంతృప్తి కానవస్తుంది. బంధుమిత్రులతో సంబంధ బాంధవ్యాలు బాగుగా ఉంటాయి. దైవ, పుణ్య, సేవా కార్యక్రమాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. విద్యార్థులు ఉన్నత విద్యల కోసం చేసే యత్నాలు అనుకూలిస్తాయి. ప్రయాణాలు అనుకూలిస్తాయి. **తుల** : కందులు, ఎండుమిర్చి, స్టాకిస్టులు, వ్యాపారస్తులు సంతృప్తి కానవస్తుంది. రవాణా రంగాలలో వారికి మిశ్రమ ఫలితం కానవస్తుంది. రచయితలకు, పత్రికా రంగంలో వారికి కీర్తి, గౌరవాలు పెరుగుతాయి. ప్రేమానుబంధాలు బలపడ తాయి. రాజకీయాల్లో వారికి తెలివితేటలకు మంచి గుర్తింపు లభిస్తుంది. **వృశ్చికం** : కుటుంబీకుల నుంచి సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది. ఫ్యాన్సీ, సుగంధ ద్రవ్య, రసాయన వ్యాపారస్తులకు లాభదాయకం. ఉపాధ్యాయులు ఒత్తిడి సమస్యలకు లోనవుతారు. ఎదుటివారు మీకు సమఉజ్జీలేనని గ్రహించండి. గత అనుభవాలు జ్ఞప్తికి రాగలవు. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్లు అనుకూలిస్తాయి. **ధనుస్సు** : స్త్రీలకు నూతన వ్యక్తుల పరిచయం ఎంతో ఇబ్బంది కలిగిస్తుంది. మార్కెటింగ్ రంగాల్లో వారికి, పత్రికా, ప్రైవేటు సంస్థల్లో వారికి మార్పులు అనుకూలిస్తాయి. ఊహించని ఖర్చులు వల్ల స్వల్ప ఇబ్బందులు తప్పవు. విద్యార్థులకు అతి ఉత్సాహం వల్ల సమస్యలు తలెత్తుతాయి. **మకరం** : ఉపాధ్యాయులకు ఒక సమాచారం ఆసక్తి కలిగిస్తుంది. స్త్రీలు ప్రముఖుల సిఫార్సుతో దైవ దర్శనాలను త్వరగా ముగించుకుంటారు. నూతన అగ్రిమెంట్లు వాయిదా వెయ్యండి. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. నిరుద్యోగులు భవిష్యత్ గురించి పథకాలు వేసిన సత్ఫలితాలు పొందుతారు. ఖర్చులు అధికమవుతాయి. **కుంభం** : ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. చేపట్టిన పనులు మందకొడిగా సాగుతాయి. ప్రముఖులను కలుసుకొని బహుతమతులు అందజేస్తారు. రావల సిన డబ్బు చేతికి అందడం వల్ల ఆర్థిక ఇబ్బంది అంటూ ఉండదు. స్త్రీలు తేలికగా మోసపోయే ఆస్కారం కలదు. **మీనం** : కాంట్రాక్టర్లకు అధికా రులతో అవ గాహన కుదరదు. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్లకు, ప్లీడరు గుమస్తాలకు ఒడిదు డుకులు తప్పవు. కొంత మంది మీ సహాయం పొంది మిమ్మల్ని తక్కువ అంచనా వేయటం వల్ల ఆందోళనకకు గురవుతారు.

## సంకీర్తన

# ఈ పుష్కరిణిలో స్నానం చేస్తే చాలు!



కొలువైన పరమ పవిత్రమైన క్షేత్రాలలో 'గురువాయూర్' ఒకటి. దేవతల గురువైన బృహస్పతి .. వాయుదేవుడు కలిసి ఇక్కడ కృష్ణుడి మూర్తిని ప్రతిష్ఠించడం వలన ఈ క్షేత్రానికి ఈ పేరు వచ్చింది. ఇక్కడి 'రుద్ర తీర్థం' మహిమాన్వితమైనదిగా చెప్పబడు తోంది. ఈ తీర్థంలో స్నానం చేసినవారు వ్యాధుల నుంచి బయటపడతారనడానికి అనేక నిదర్శనాలు వున్నాయి.

తన తండ్రి 'పరీక్షిత్తు' మహారాజు 'తక్షకుడు' అనే పాము కాటు కారణంగా మరణించడంతో, ఆయన కుమారుడైన 'జనమేజయుడు' సర్పజాతి పట్ల ద్వేషంతో 'సర్పయాగం' చేశాడు. అలా అనేక సర్పాలను చంపిన పాప ఫలితంగా ఆయనకి 'కుష్టు వ్యాధి' సంక్రమించింది.


ఆ వ్యాధితో బాధపడుతోన్న ఆయనకి పరశురాముడు తారసపడతాడు.' 'గురువాయూర్'లోని 'రుద్ర తీర్థం'లో స్నానమాచరించమని చెబుతాడు. దాంతో ఆయన శ్రీకృష్ణుడిని ఆరాధిస్తూ అనునిత్యం ఆ తీర్థంలో స్నానమాచరిస్తూ వస్తాడు. ఫలితంగా కొంతకాలానికి అతని వ్యాధి పూర్తిగా తగ్గిపోతుంది. ఇలా ఈ తీర్థంలో స్నానమాచరించి వివిధ రకాల వ్యాధుల బారి నుంచి బయటపడినవాళ్లు ఎంతోమంది వున్నారని చరిత్ర చెబుతోంది.

## ఇక్కడి శిల్పకళ చూసి తీరవలసిందే!

ప్రాచీన క్షేత్రాలను దర్శించినప్పుడు అక్కడి శిల్పకళ అద్భుతమనిపిస్తుంది .. ఆశ్చర్యానందాలను కలిగిస్తుంది. అలా శిల్పకళతో సహా విలసిల్లే క్షేత్రాలలో ఒకటి చిత్తూరు జిల్లా 'సోంపాళ్యం'లో కనిపిస్తుంది. ఇక్కడ ఆవిర్భవించిన చెన్నకేశవస్వామికి విజయనగర రాజులు ఆలయాన్ని నిర్మించినట్టు చరిత్ర చెబుతోంది.

సువిశాలమైన ప్రదేశంలో ఈ ఆలయం నిర్మించబడింది. పొడవైన ప్రాకారాలు .. మంటపాలు .. స్తంభాలు ఆలయ వైభవానికి అద్దం పడుతుంటాయి. గర్భాలయంలో చెన్నకేశవస్వామి .. ప్రత్యేక మందిరంలో లక్ష్మీదేవి పూజలు అందుకుంటూ వుంటారు. ఈ ఆలయంలో గోడలు .. స్తంభాలు .. మంటపాలు అన్నీకూడా అలనాటి శిల్పకళా వైభవాన్ని ఆవిష్కరిస్తుంటాయి.

పురాణ దృశ్యాలతో పాటు ప్రత్యేక శిల్పాలు ఔరా! అనిపించకమానవు. అమరశిల్పి జక్కన్న .. ఆయన శిష్య బృందం ఈ శిల్పాలను మలిచారని చెబుతారు. అందమైన ఆ శిల్పాలను వాళ్లు మలిచింది రాయితోనా .. మైనంతోనా అనే ఆశ్చర్యం కలిగేంతగా ఆ శిల్పకళ ఉంటుంది. స్వామివారి మహిమలతో పాటు .. అలనాటి శిల్పుల అద్భుతమైన శిల్పకళా చాతుర్యం కారణంగా, ఈ క్షేత్రం మరింత విశిష్టతను సంతరించుకుని కనిపిస్తుంది.




అగ్రిగోల్డ్ కేసులో కీలక మలుపు

# చైర్మన్ సోదరుడు అరెస్ట్



హైదరాబాద్‌: మీ సొమ్మును మా సంస్థలో మదుపు చేస్తే, దానికి రెట్టింపు చెల్లిస్తామని ప్రజల నుంచి వేల కోట్లు సేకరించి, తర్వాత బోర్డు తిప్పేసిన అగ్రిగోల్డ్ వ్యవహారంలో కీలక నిందితుడిని ఎట్టకేలకు అదుపులోకి తీసుకున్నారు. గతంలో ఆ సంస్థకు వైస్-ప్రెసిడెంట్‌గా వ్యవహరించిన అవ్వా సీతారామారావును ఏపీ సీఐడీ పోలీసులు ఢిల్లీలో అరెస్ట్ చేశారు. ఛైర్మన్ వెంట్రామారావుకు స్వయానా సోదరుడైన సీతారామారావు లావాదేవీలను తెరవెనుక ఉండి నడిపి కీలకంగా వ్యవహరించారు. 2011 వరకు అగ్రిగోల్డ్ బోర్డు మెంబర్‌గా ఉన్న ఆయన, అనంతరం పథకం ప్రకారం ఆ సంస్థ నుంచి తప్పుకున్నారు. బోర్డు తిప్పేసిన తర్వాత కనిపించకుండా పోయారు. అగ్రిగోల్డ్‌పై కేసు నమోదు తర్వాత అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన ఆయన, ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నించారు. ఈ క్రమంలో కాంగ్రెస్ నేత, ప్రముఖ న్యాయవాది కపిల్ సిబల్‌ను సంప్రదించాడు. అయితే ముందస్తు బెయిల్‌కు హైకోర్టు నిరాకరించడంతో మళ్లీ అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. ప్రస్తుతం జైల్లో ఉన్న తమవారిని బయటకు తేవడానికి ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు నిఘా పెట్టారు. అలాగే అగ్రిగోల్డ్ సంస్థలను వేలం ద్వారా కొనుగోలు చేయడానికి ముందుకొచ్చిన జీఎస్సెల్ గ్రూప్‌ను సీతారామారావు ప్రభావితం చేస్తున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. సీఐడి పోలీసులకు దొరక్కుండా తప్పించుకు తిరుగుతున్న సీతారామారావును ఎట్టకేలకు గురుగ్రామ్‌లో అరెస్ట్ చేశారు. నిందితుడ్ని స్థానిక కోర్టులో హాజరుపర్చి ట్రాన్సిట్ వారెంట్‌పై బుధవారం ఉదయం విజయవాడకు తీసుకువచ్చే అవకాశం ఉందని ఉన్నతాధికారులు తెలిపారు. అగ్రిగోల్డ్ ఆస్తుల వాస్తవిక విలువెంత? లావాదేవీలు ఎలా జరిగాయి? అనే అంశాలపై సీతారామారావును పోలీసులు ప్రశ్నించే అవకాశం ఉంది. ప్రస్తుతం అగ్రిగోల్డ్ కేసుపై హైకోర్టు విచారణ సాగిస్తోంది. కష్టపడి సంపాదించిందంతా అగ్రిగోల్డ్‌లో పెట్టి రోడ్డునపడ్డ కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడ్డారు. మరి బాధితులకు ఎప్పటికి న్యాయం జరుగుతుంది? ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే సందేహాలకు సమాధానం దొరకడం కష్టమే.

# ప్రతి రైతుకూ చెక్కులివ్వండి



హైదరాబాద్: రైతులకు మేలు చేయగల్గితేనే సాధించిన తెలంగాణకు సార్థకత అని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. పంటల పెట్టుబడి సాయం చేతికొచ్చాక రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తోందన్నారు. రూపాయి ఖర్చు పెట్టకుండా, ఎక్కడికీ తిరగకుండా పాసుపుస్తకాలు ఇచ్చామని అన్నారు. ప్రగతిభవన్‌లో వివిధ శాఖల అధికారులతో రైతుబంధు, పట్టాదారు పాసుపుస్తకాలపై సమీక్షించారు. జూన్ 2లోగా రైతులందరికీ పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని ఆదేశించారు. ఏ ఒక్కరైతూ మిగలకుండా అందరికీ రైతుబంధు చెక్కులు, పాసుపుస్తకాలు ఇవ్వాలని నిర్దేశించారు. మిగిలిన రైతులు తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి పాసుపుస్తకాలు, చెక్కులు తీసుకోవాలని సూచించారు. సమస్యలేవైనా ఉంటే పరిష్కరించి జూన్ 2 నాటికి పంపిణీ పూర్తిచేయాలని సూచించారు.

ప్రభుత్వం చిత్తశుద్ధికి అనుగుణంగా కొందరు అధికారులు ఉండటంలేదని, భూ రికార్డుల కార్యక్రమాన్ని కొన్నిచోట్ల సరిగ్గా నిర్వహించడంలేదని ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తంచేశారు.






దొంగనోట్లు మార్చే

# ముఠా అరెస్టు

డీఎస్పీ సిహెచ్. రామారావు



పెద్దాపురం: దొంగనోట్లు మార్చే ముఠా సభ్యులు ఇటీవల పెద్దాపురం పరిసర ప్రాంతాలలో సంచరిస్తున్నట్లుగా వచ్చిన సమాచారం నేపథ్యంలో ఐదుగురు ముఠా సభ్యులను అదుపులోనికి తీసుకున్నట్లు డీఎస్పీ సిహెచ్. రామారావు తెలిపారు. మంగళవారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివిధ ప్రాంతాలకు చెందిన యువత పెడదారిపట్టి, వ్యసనాలకు అలవాటు పడి, తేలికగా ధన సంపాదనకు ఆకర్షితులై, దొంగ నోట్ల మార్పిడి వ్యాపారంచేస్తూ చట్టానికి పట్టుబడి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఎ1 భూపాల రవితేజ, ఎ2 కె. వినోద్ సతీష్ రెడ్డి (ఎంబిబిఎస్), ఎ3 వసంతాడ దినేష్ (బిటెక్ ఇంజనీర్), ఏ4 వారాది రాజశేఖర్ (బిటెక్ ఇంజనీర్), ఏ5 షేక్ అలీమ్ ఉన్నారు. వీరినుండి రూ. 1 లక్ష 42 వేల 600 వందల విలువగల దొంగనోట్లు పట్టుకోవడం జరిగిందని డీఎస్పీ తెలిపారు. వీరిలో ఇద్దరు ఇంజనీర్లుగా, ఒకరు డాక్టరుగాను ఉద్యోగస్తులు కావడం గమనార్హం. జిల్లా ఎస్పీ వారి ఆదేశాల మేరకు నేరస్థులపై నిరంతరం నిఘా ఏర్పాటు చేయడంజరిగిందని, అన్నారు. ఈ నేర పరిశోధనలో దర్యాప్తునకు సహకరించిన సీఐ వల్లీ, బలరామ్, ఎస్ఐ సూర్యనారాయణ, రాధాకృష్ణ, రాకేష్ నాగరాజు మరియు రంగంపేట ఎస్ఐ వెంకటేశ్వర్లు, పెద్దాపురం ఎస్ఐ కృష్ణభగవాన్‌లకు డీసీపీ ధన్యవాదాలు తెలిపారు. ఈ విలేఖరుల సమావేశంలో డీఎస్పీ సిహెచ్. రామారావు, సీఐ శ్రీనివాస్ తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.




ERROR: undefined
OFFENDING COMMAND: